## కట్టుదిట్టంగా ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు



16లో.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 3, ఏప్రిల్ 2025 16 పేజీలు


# ఒకరిపై మరొకరు... అవినీతి కప్పిపుచ్చుకునే యత్నం

2 లో..



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** అవినీతి బాగోతం బయటపడటంతో తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు ఖాకీలు పోటీపడుతున్నారు. జీతం లేకపోయినా ఉన్నతాధికారుల దృష్టి మరల్చి లక్షలు దండుకున్న అధికారులు, కానిస్టేబుల్ వ్యవహారం బయటపడటంతో కరీంనగర్ జిల్లా విధులు నుండి రిలీవ్ చేశారు. అధికారుల జేబులు నింపి అవినీతికి తెరలేపిన కానిస్టేబుల్ కు సొంత జిల్లాలో కూడా చుక్కెదురైంది... ముందుగా అక్కడ కూడా ఎంటి (మోటార్ ట్రాన్స్పోర్ట్) విభాగంలో పోస్టింగ్ ఇచ్చిన అక్కడి ఆర్ఐలు,కరీంనగర్ లో చేసిన అవినీతి బాగోతం తెలిసి జనరల్ విధులు కేటాయించారు. అక్కడితో సమస్య అంత ముగిసిపోయిందనుకున్న తరుణంలో అధికారుల మధ్య పోస్టింగ్ పంచాయతీ మొదలైంది. ఆదాయం ఉన్న పోస్టింగ్ కావడంతో గతంలో పనిచేసిన సీనియర్ అధికారులే ఈ వ్యవహారం లీక్ చేశారని ప్రచారం జరిగింది.

## ఆదాయ పోస్టింగ్ పై అందరి దృష్టి

అయితే ఆ శాఖకు వెళ్లేందుకు సిద్ధంగా లేని సీనియర్ అధికారులు అక్కడ కొనసాగుతున్న వారికి ఒకరంటే ఒకరికి గిట్టక అసలు బాగోతాన్ని బయటపెట్టుకున్నారని ప్రచారం కొనసాగుతుంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అధికారులు ఆ పోస్టింగ్ కోసం పోటీపడి మరి ప్రస్తుతం పని చేస్తున్న అధికారిని తప్పించేందుకు ఈ కుట్రకు తెర లేపాడని చర్చ జరుగుతుంది.

**ఆ పోస్ట్ కోసమే ఎందుకు...?**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఏర్పడిన తర్వాత అప్పటి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి పోలీస్ శాఖకు వాహనాలు సమకూర్చింది.వాటి నిర్వహణ కోసం కూడా ప్రత్యేకంగా నిధులు కేటాయించడంతో ఎంటి విభాగానికి అక్కడే పోటీ మొదలైందనే చెప్పుకోవచ్చు. వాహనాల నిర్వహణ కోసం ప్రతినెల లక్షలాది రూపాయలు వస్తుండటం తో అవినీతికి తెరలేపారు.గతంలో మాదిరిగా ప్రభుత్వ అయిల్ పంపులు లేకపోవడం,ప్రైవేట్ డీలర్ల వద్ద పెట్రోల్, డీజిల్ పోయించడంతో అక్కడే అవినీతికి బీజం పడింది. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల వాహనాలను అధికారులే మెయింటెనెన్స్ నిర్వహించుకుటుండగా...

# బూటకపు ఎన్‌కౌంటర్‌లు మానుకోవాలి

2లో..





కామ్రేడ్ రేణుక, సుధీర్‌లను పట్టుకుని హతమార్చారు

దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్‌లో భాగంగా దండకారణ్యంలోని ఆదివాసీలపై ముప్పేట దాడి చేస్తున్నారని అమాయక ప్రజలను ఎన్‌కౌంటర్ చేసి ఎదురుకాల్పుల్లో హతమైనట్లు ప్రచారం చేస్తున్నారని జనవరి 25న కామ్రేడ్ సుధీర్‌ను, మార్చి 31న కామ్రేడ్ రేణుక నిరాయుధులుగా చేసి హత్య చేశారని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.దండెవాత, బీజాపూర్ జిల్లా సరిహద్దులోని ఇంద్రావతి నడిఒడ్డున మార్చి 31న జరిగిన ఎన్‌కౌంటర్‌లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలుకామ్రేడ్ రేణుక అలియాస్ భాను, అలియాస్ చైతే ఎన్‌కౌంటర్‌లో..

# ప్రభుత్వంతో శాంతి చర్చలకు సిద్ధం.. కాల్పుల విరమణ పాటిస్తాం..

2లో..



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిది.. అభయ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ప్రపంచ దేశాలకు ఆదర్శంగా కొనసాగుతున్న అతిపెద్ద ప్రజాస్వామ్య విలువలు కలిగిన మన భారతదేశంలో ఈ దేశ ప్రజలు స్వాతంత్ర్యానికి పూర్వం నుండి నేటి వరకు సబ్బండ వర్గాల ప్రజలు హింసను కోరుకోవడం లేదు. భారతీయులమై ఉన్న మనం.. మనలో మనం.. చంపడాలు.. చంపబడడాలు, నిత్యం జరుగుతున్న రాజ్యహింసంలో దేశ ప్రజలు పాలక ప్రభుత్వాలను విప్లవ పార్టీలను కోరుకుంటున్నది శాంతి చర్చలే.. ఇక్కడ జరుగుతున్నది. విప్లవ పార్టీలు అణగారిన ప్రజల కోసం చేస్తున్న ప్రజాపోరాటాలను పాలక ప్రభుత్వాలు శాంతి భద్రతల సమస్యగా పరిగణిస్తున్నంత కాలం దేశంలో ఎక్కడో ఒక చోట హింసాత్మక సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి.

# బూటకపు ఎన్‌కౌంటర్‌లు మానుకోవాలి

మొదటి పేజి తరువాయి..

చనిపోయారని పోలీసు ఉన్నతాధికారులు విడుదల చేసిన ప్రకటన అవాస్తవమని, నిజానికి రేణుక అనారోగ్య కారణంగా భైరంఘడ్ పోలీసుస్టేషన్ పరిధిలోని బెల్నాడ్ గ్రామంలో ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న విషయాన్ని తెలుసుకున్న భద్రతా బలగాలు తెల్లవారుజామున 4 గంటలకు చైతీ ఉన్న నివాసాన్ని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారని, ఆమెను తెలంగాణ - ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు చెందిన ఇంటెలిజెన్స్ వర్గాలు 3 గంటల పాటు విచారించి మరుసటి రోజు ఉదయం ఇంద్రావతినది ఒడ్డుకు తీసుకుని వెళ్ళి దారుణంగా హతమార్చి ఎన్‌కౌంటర్ అనే కట్టుకథ అల్లి అక్కడ ఇన్‌సాస్‌రైఫిల్, మందుగుండి సామాగ్రి, ఇతర వస్తువులను పెట్టి ఎన్‌కౌంటర్ కథ అల్లారని అన్నారు. కామ్రేడ్ గుమ్మడివెళ్ళి రేణుక జనగామ జిల్లా దేవరప్పుల మండలం కడివెండి గ్రామం కాగా ... ఎల్ఎల్‌బీ పూర్తి చేసి తిరుపతిలో న్యాయవాది వృత్తిని సైతం చేపట్టి ఉద్యమం పట్ల ఆకర్షితురాలై పార్టీలో చేరారన్నారు. దాదాపు 35 యేండ్లు విప్లవోద్యమంలో పలు క్రియాశీలక పాత్రలు పోషించి పార్టీకు వెన్నుదన్నుగా ఉంటూ పీడిత ప్రజల కోసం పోరాడిన వీరవనిత అని కొనియాడారు. తాను కలలు కన్న సమాజ స్థాపనకు కట్టుబడి పనిచేసిన ఆమెకు విప్లవజోహార్లు అర్పిస్తున్నామని అన్నారు. అదేవిధంగా మార్చి 25న సీనియర్ కామ్రేడ్ ఇంద్రావరి ఏరియా కమిటీ సభ్యులు లంకేశ్వర సారయ్య అలియాస్ సుధీర్‌తో పాటు బొడ్గా గ్రామంలోని కొంతమంది గ్రామస్తులను అదుపులోకి తీసుకుని విచారించి విచారణ అనంతరం సుధీర్‌తో పాటు మరో ఇద్దరు గ్రామస్తులను ఎన్‌కౌంటర్ చేశారని పోలీసులు ప్రకటన విడుదల చేశారని అన్నారు. ఈ ఎన్‌కౌంటర్ సైతం బూటకం అని, చనిపోయిన సుధీర్‌పై రూ. 25లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు తప్పుడు కథనాన్ని ప్రజలకు చేరవేసారని, నిజానికి కామ్రేడ్ సుధీర్ ఇంద్రావతి ప్రాంతానికి జనతన సర్కార్‌కు గురీజగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడని, అనారోగ్య కారణాలతో స్థానిక కార్మికుల సహకారంతో కొద్ది రోజులుగా అక్కడే ఉంటున్నాడని పేర్కొన్నారు. 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు అమరులైన సహచరులందరికి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ వినయపూర్వకంగా నివాళులు అర్పిస్తుందని, విప్లవకారుల త్యాగాలు వృధా కావని అన్నారు. దండకారణ్యంలో తీవ్రమైన అణచివేత కారణంగా అక్కడ జరుగుతున్న విషయాలను ప్రజలకు చేరవేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్‌లో భాగంగా చేపడుతున్నా అణచివేతను తీవ్రంగా వ్యతిరేకించాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొని ఉంది.

# ఒకరిపై మరొకరు... అవినీతి కప్పిపుచ్చుకునే యత్నం

మొదటి పేజి తరువాయి..

వాటి పేరు మీద బిల్లులు ఎంటి అధికారులు తీసుకోవడంతో కోట్లకు పడగలెత్తారు. జిల్లా కేంద్రంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు ఒక్కొక్క అధికారి తమ స్థాయిని మించిన ఆస్తులు సంపాదించుకొని, భవనాలు నిర్మించుకొని రాజ్యమేలుతున్నారు.

కరీంనగర్ కమిషనరేట్ లో పనిచేసిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు ఇక్కడ ఆస్తులు కూడబెట్టారంటే వారి అవినీతి ఏస్థాయిలో ఉందో ఊహించ వచ్చు. ఈ విషయంపై పోలీస్ శాఖ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తారా అనే విషయం తెలియాల్సి ఉంది...

## ప్రభుత్వంతో శాంతి చర్చలకు సిద్ధం..

# కాల్పుల విరమణ పాటిస్తాం..



మొదటి పేజి తరువాయి..

విప్లవ పార్టీలు ఎలెత్తి చూపుతున్న సమస్యలను పాలకప్రభుత్వాలు సామాజిక సమస్యగా గుర్తించినప్పుడే శాంతి చర్చలు ఎప్పుడు జరిపిన అది దేశ ప్రజల శ్రేయస్సు కోరుకున్నవారవుతారు. 2004సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజాసంఘాలు, ప్రభుత్వానికి అప్పటి పీపుల్స్‌వార్ నక్సలైట్లకు మధ్య వారధిగా, సారధిగా ఆనాడు జరిగిన చర్చలు ఎంత వరకు సఫలికృతమయ్యాయో.. మనమంత ఆత్మవలోకనం చేసుకోవల్సిన అవసరం ఎంతైన ఉంది. ఇప్పుడు ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం విడిపోయింది. 21సంవత్సరాల తర్వాత భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) శాంతి చర్చలకు సిద్ధమంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట బుధవారం విలేకరులకు పంపిన సుదీర్ఘ లేఖలో పాలకప్రభుత్వాలకు శాంతి చర్చలక కమిటీకి దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, మావోయిస్టు పార్టీ కాల్పుల విరమణకు సిద్ధపడడం హర్షనీయమైన అంశమే. కేంద్ర కమిటీ మావోయిస్టు అధికార ప్రతినిధి అభయ్ పంపిన రెండు పేజీల లేఖలో ఈ విదంగా వివరించారు. మద్యభారతంలో జరుగుతున్న యుద్దాన్ని వెంటనే ఆపాలి. భారత ప్రభుత్వం సిపిఐ (మావోయిస్టు)లను

బేషరతుగా విరమణ ప్రకటించి, శాంతి చర్చలు జరపాలని అన్న అంశంపై మార్చి 24 హైద్రాబాద్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. నేటి పరిస్థితిలో శాంతి చర్చల కమిటీ ఏర్పాటును అది శాంతి కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడాన్ని మావోయిస్టు పార్టీ స్వాగతిస్తున్నట్లు, శాంతి చర్చల పట్ల మావోయిస్టు కేంద్ర కమిటీ తన వైఖరిని ఈ విధంగా వివరిస్తున్నట్లు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ తన లేఖలో పేర్కొన్నారు.

2024 జనవరిలో బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు బిజెపి కేంద్ర ప్రభుత్వం, విప్లవోద్యమం ప్రభావిత రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కగార్ పేరుతో విప్లవోద్యమ భవితను రాష్ట్రాల ప్రజలపై ప్రతిఘాతుక యుద్దాన్ని ప్రారంభించాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రజలని మోసగించడానికి చత్తీస్‌ఘడ్ రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి విజయ్ శర్మ మా ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపడానికి సిద్ధమేంటూ మావోయిస్టులు చర్చలకు రావాలని, పలుమార్లు పదే పదే ప్రకటనలు చేసారు. ఆ సందర్భంగా మావోయిస్టు పార్టీ దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ మీడియా ప్రతినిధి కామ్రేడ్ వికల్స్ రెండు సార్లు మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమేనని తెలియజేయడం జరిగిందన్నారు. శాంతి చర్చలకోసం సానుకూల వాతవారణం చేయడం కోసం కగార్ పేరుతో ఆదివాసీ ప్రజానికంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న హత్యకాండను నిలిపివేయాలని బస్తర్ ప్రాంతంలో మోహరించిన కేంద్ర, రాష్ట్ర సాయుద బలగాలను బ్యారగ్‌లకు పరిమితం చేయాలని సాయుద బలగాలు కొత్త క్యాంపులను నిలిపివేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు చేయడం జరిగిందని, మావోయిస్టు అధికార ప్రతినిధి



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

కేంద్ర కమిటీ

అభయ్ తన లేఖలో వివరించారు. ఈ ప్రతిపాదనల పట్ల స ్పందించకుండా ఎలాంటి జవాబు ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 15నెలలుగా విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్రాలన్నింట ముఖ్యంగా చత్తీస్‌ఘడ్‌లో ప్రతిఘాతుక కగార్ యుద్దాన్ని తీవ్రంగా కొనసాగుతున్నాయని ఆయన లేఖలో ఆరోపించారు. ఈ యుద్దంలో దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 400కుపైగా మావోయిస్టు పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజావిముక్తి గెరిల్లా సైన్యానికి చెందిన వివిధ కమాండర్‌లను, సభ్యులను, సాధారణ ఆదివాసీ ప్రజానికాన్ని హత్య చేసాయని అభయ్ తన లేఖలో దుయ్యబట్టారు. విప్లవోద్యమ ప్రాంతాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయుదబలగాలు వేలాది మందిని అరెస్టులు చేసి, అక్రమ కేసులు మోపి, అక్కడ జైళ్ల పాలు చేస్తున్నాయని మావోయిస్టు నేత అభయ్ తన లేఖలో వివరించారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక పథకం ప్రకారమే సాధారణ ప్రజానికాన్ని హత్య చేస్తున్నాయి. చుట్టివేసి, చంపివేసే (కార్టెన్ ఆండ్ కిల్) అపరేషన్‌లో చిక్కుకుంటున్న మావోయిస్టు పార్టీకి చెందిన పిఎల్‌జిఎకు చెందిన నిరాయుద సభ్యులను గాయపడి శత్రువు సాయుద బలగాలకు చిక్కిన సభ్యులను అమానవీయ చిత్రహింసలకు గురిచేసి హత్య చేస్తున్నారని, మహిళా కామ్రేడ్స్ సాముహిక హత్యచారాలు చేసి, హత్య చేస్తున్నాయని, అందుకే ఈ యుద్దాన్ని నరసంహారం (జినోసైడ్) అంటున్నామని అభయ్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ యుద్దంలో కేంద్ర ప్రభుత్వం కమాండో బలగాల ముసుగులో భారత సైన్యాన్ని మోహరించిందని, విప్లవోద్యమ

ప్రాంతాన్ని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించకుండానే అంతర్గత భద్రత కోసం సైన్యాన్ని ఉపయోగించడం భారత రాజ్యాంగ వ్యతిరేకమని అభయ్ పేర్కొన్నారు. కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించిగానీ, ప్రకటించకగానీ, సొంత దేశ ప్రజలపై సైన్యాన్ని

ఉపయోగించడం రాజ్యాంగ మౌళిక భావనాలకే వ్యతరేకం అని, సామ్రాజ్యవాదుల దళారి పెట్టుబడిదారుల భూస్వాముల దోపిడి పీడలను సుస్థిరం చేయడం కోసమే, హిందూ రాష్ట్ర ఏర్పాటు కోసమే బిజెపి పాలిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ అపరేషన్ యుద్దాన్ని కొనసాగిస్తున్నాయని అభయ్ తీవ్రంగా దుయ్యబట్టారు. దోపిడి వర్గాలకు ప్రాతినిత్యం వహించే ఇతర రాజకీయ పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులో భాగస్వాములుగా ఉన్నాయని అభయ్ తన లేఖలో వివరించారు. బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు-ఆర్ఎస్ఎస్ బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించతలపెట్టిన వికాసిత్ భారత్-హిందూ రాష్ట్రం ఎలా ఉంటుందనేది కగార్ యుద్దం ద్వారానే స్పష్టం అవుతుందని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఆదివాసుల పేద ప్రజల రక్తపు పునాదులపై నిర్మాణం అవుతుందని, అది రేపు దేశంలోని రైతాంగ భూములను ప్రాకృత్రిక వనరులను మార్కెట్‌ను, ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ కార్పోరేట్లను కట్టబెడుతుందని లేఖలో అభయ్ వివరించారు. మత మైనార్టీలపై వివక్షతను రాజ్యాంగం బద్దం చేస్తుందని, సమైక్య వ్యవస్థను నాశనం చేసి, నియంతృత్వ కేంద్ర ప్రభుత్వాన్ని (అటోక్రెటిక్ యూనిటరి స్టేట్‌ను) నిర్మిస్తుందని ఆయన లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ నాయకత్వంలో ఆదివాసీలు, వారితో తరాతరాలుగా నివాసం ఉంటున్న గైరాదివాసీ పేద ప్రజానికం తమ జల్, జంగల్, జమీన్‌పై అధికారం కోసం స్వయం పాలన కోసం తమ సంస్కృతిక, సాంప్రదాయాల కోసం, తమ రక్షణ కోసం, తమ మాతృభాషల రక్షణ కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం సామ్రాజ్యవాద దళారీ పెట్టుబడిదారి వ్యవస్థ పోరాడుతుందన్నారు. భూ స్వామ్య వ్యవస్థను కూలదోసి, సమాసమాజ స్థాపనకోసం బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాపోరాటాలు నిర్మూలించడం కోసం తూర్పు భారతంలో కగార్ యుద్దాన్ని కొనసాగిస్తున్నాయని కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ లేఖలో పేర్కొన్నారు. సామ్రాజ్యవాదుల దళారీ పెట్టుబడిదారుల, భూస్వాముల దోపిడి పీడనల నుండి దేశంలోని పీడిత ప్రజలు, పీడిత సాంఘీక సముదాయాల పీడిత జాతుల విముక్తి కోసం మావోయిస్టు పార్టీ పోరాడుతుంటే ఆ పోరాటాలను అనిచివేయడానికి పట్టణాల్లో, మైదానాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయుద పోలీస్ బలగాల్ని, ఎన్ఐఏ లాంటి ఇంటలీజెన్స్ ఎజెన్సీల ఉపయోగించి, పోరాడే ప్రజానికంపై దాడులు చేస్తున్నాయని, ప్రజాప్రక్ష మేధావులపై భీమా కొరేగావ్ కుట్ర కేసును మోపి జైల్లో బందించారని అభయ్ పేర్కొన్నారు. బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు, ఇతర రాష్ట్రాల ప్రజలు కగార్ పేరుతో యుద్దాన్ని కొనసాగిస్తున్నాయని, ఆదివాసీ యువతి, యువకులను సాయుద బలగాలను బర్తీ చేసుకుని, వారిచేతనే ఆదివాసీలను హత్యలు చేయిస్తున్నారని మావోయిస్టు నేత అభయ్ లేఖలో వివరించారు. ఈ పరిస్థితులలో ప్రజల ప్రయోజనాల కోసం మేము ఎప్పుడైన శాంతి చర్చలకు సిద్దమే, కాల్పుల విరమణకు సిద్దమే అందుకే శాంతి చర్చల కోసం సానుకూల వాతవారణాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్బంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందు మావోయిస్టు పార్టీ తన ప్రతిపాదన చేస్తున్నామని అభయ్ లేఖలో పేర్కొన్నారు. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ పేరుతో చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర (గడ్చిరోలి), ఒడిస్సా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో చేస్తున్న హత్యకాండాలను, నరసంహారాన్ని నిలిపివేయాలని, సాయుద బలగాల కొత్త క్యాంపుల ఏర్పాటు అపివేయాలని మావోయిస్టు పార్టీ ప్రతిపాదిస్తున్నట్లు అభయ్ లేఖలో వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందిస్తే మావోయిస్టు పార్టీ తక్షణమే కాల్పుల విరమణ ప్రకటిస్తామని అభయ్ తన లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ చేస్తున్న ఈ శాంతి చర్చల ఆధారంగా శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని శాంతి చర్చల కమిటీకి దేశంలోని ప్రజాపక్ష మేధావులకు, రచయితలకు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు హక్కుల సంఘాలకు ఆదివాసీ, దళిత సంఘాలకు, విద్యార్థి యువజనులకు, పర్యావరణ కార్యకర్తలకు అందరికి మావోయిస్టు పార్టీ తమ లేఖలో విజ్ఞప్తి చేసింది. శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రజలపై ఒత్తిడి తెచ్చేలా దేశ వ్యాప్తంగా అన్ని పట్టణాల్లో, నగరాల్లో, జిల్లా, తాలూకా కేంద్రాలలో యూనివర్సిటీల్లో ప్రచార క్యాంపెయిన్‌ను చేపట్టవల్సిందిగా మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ తన సుధీర్ఘ లేఖలో విజ్ఞప్తి చేసారు.

# ఆన్‌లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

**విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా**

**మధ్యాహ్న భోజనంపై వీడియో కాన్ఫరెన్స్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఆన్‌లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ,!! ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని తెలిపారు. ఏప్రిల్ నెలలో పెద్దపల్లి, కొత్తగూడెం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలో ప్రతిరోజు విద్యార్థుల హాజరు నమోదు చేసే లో సాఫ్ట్వేర్ క్షేత్ర స్థాయిలో పంపాలని, వీటి ద్వారా విద్యార్థులు హాజరు నమోదు చేస్తూ బిల్లుల తయారీ చర్యలు చేపడుతామని అన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా పెద్దపెల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్‌లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని తెలిపారు. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని పాఠశాలలకు లాగిన్ ఐడి లు తయారు చేసి అందిస్తే ప్రతి రోజూ హాజరు వివరాలను ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పది నెలల తర్వాత లై డిటెక్టర్ టెస్ట్ ద్వారా హత్య కేసులో నిందితుల గుర్తింపు

**సి ఐ శ్రీకృష్ణారెడ్డిని అభినందించిన డి.ఎస్.పి రఘు చందర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ గ్రామ శివారులో గత సంవత్సరం జూన్ 14న రోళ్ల వాగు దగ్గర ఒక గుర్తు తెలియని వ్యక్తిని పెట్రోల్ పోసి నిప్పంటించి కాల్చి చంపినారని, అప్పటి బీర్పూర్ పంచాయితీ కార్యదర్శి పుర్రే చిన్న నర్సయ్య బీర్పూర్ పోలీసు స్టేషన్ లో ధరకాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని, దర్యాప్తులో భాగంగా, మొదట అనుమానంతో మృతుడి యొక్క కుటుంబసభ్యులయిన చిన్న కుమారుడు అంకం సాయి కుమార్ మరియు భార్య అంకం అరుణకు మృతదేహాన్ని చూపించినా కానీ వారు ఆ శవం అతనిది కాదని ఒక అనాధ శవంలాగా వదిలేసి వెళ్ళిపోయారు. ఆ తర్వాత మృతుడి యొక్క ఎముక భాగాలను డి ఎన్ ఏ పరీక్ష నిమిత్తం ఎఫ్ఎస్ఎల్, హైదరాబాద్ కు పంపి, చనిపోయిన వ్యక్తి అంకం లక్ష్మీనారాయణ, తండ్రి పేరు రాజం, 55 సంవత్సరాలు, నర్సింహులపల్లి గ్రామం గా గుర్తించి, ఈ విషయం నిందితులకు తెలియచేసినా కానీ వారిలో ఎలాంటి భాధ లేకపోవడం మరియు మృతుడికి హిందూ సాంప్రదాయం ప్రకారం జరిపించాల్సిన కర్మ కాండలు జరిపించక పోవడంతో, మృతుడి చిన్న కుమారుడు అంకం సాయి కుమార్ మరియు భార్య అంకం అరుణ పరవర్తన మీద అనుమానం ఉండటం తో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా మొదట వారు నేరం అంగీకరించక పోవడంతో, ఈ వారికి ఎఫ్ఎస్ఎల్, హైదరాబాద్ లో అందుబాటులో ఉన్న ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం పాలిగ్రాఫ్ (లై డిటెక్టర్) టెస్ట్ కు మృతుడి చిన్న కుమారుడు అంకం సాయి కుమార్ మరియు భార్య అంకం అరుణ ను పంపి ఆ టెస్ట్ ఫలితాల ద్వారా అంకం లక్ష్మీనారాయణను



హత్య చేసింది వారేనని నిర్ధారించుకొని బుధవారం నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా, నిందితులు అంకం సాయికుమార్ తన తండ్రి అంకం లక్ష్మీనారాయణ రోజూ తాగి వచ్చి, ఏ పని లేకుండా గొడవ చేస్తున్నాడని ఉద్దేశంతో, మృతుడి యొక్క కొడుకు మరియు తన భార్య ఇద్దరు కలిసి చంపి పెట్రోల్ పోసి నిప్పంటించి కాల్చినారని నేరం ఒప్పుకోగా వారిని ఈరోజు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినారు. ఈకేసును ధర్యాప్తు అధికారి పరిశోధించిన జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, వై కృష్ణారెడ్డి ని జగిత్యాల డిఎస్‌పి రఘుచందర్ అభినందించారు

## జిల్లా విద్యాధికారి రామును సన్మానించిన పిఆర్‌టియు టీ ఎస్ నాయకులు

జగిత్యాల టౌన్ ,ప్రభాత వార్త:



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించిన జిల్లా విద్యాశాఖ అధికారి రాము ను బుధవారం సన్మానం చేసిన పి ఆర్‌టియు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద రావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేని మల్లారెడ్డి. పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లా పశువైద్య, పశు సంవర్ధక అధికారి డాక్టర్ వేణుగోపాల్ రావు స్వాగతించిన పశు వైద్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ అధ్వర్యంలో బుధవారం జిల్లా పశువైద్యాధికారి వేణుగోపాల్ రావుకు శుభాకాంక్షలు తెలిపి స్వాగతించడం జరిగిందని జగిత్యాల జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భోనగిరి నరేష్ , రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ రాజేందర్ రెడ్డి, జిల్లా అసోసి యేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ సునీల్, ఉపాధ్యక్షులు డాక్టర్ హిమజ, జాయింట్ సెక్రటరీ డాక్టర్ అశోక్ మరియు జిల్లా పశువైద్య అధికారులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సంతోష్, డాక్టర్ కమలాకర్, డాక్టర్ గంగప్రసాద్ పాల్గొన్నారు.

## తెలంగాణ హై కోర్టు అడ్వొకేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, నూతన కార్యవర్గాన్ని శుభాకాంక్షలు తెలిపిన అడ్వొకేట్ పాదం తిరుపతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇటీవల జరిగిన తెలంగాణ హై కోర్టు అడ్వొకేట్స్ అసోసియేషన్ నూతన కార్య వర్గానికి శుభాకాంక్షలు తెలిపిన అడ్వకేట్ పాదం తిరుపతి. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా గెలుపొందిన జగన్ ను ఉపాధ్యక్షునిగా గెలుపొందిన గొల్లపల్లి మండలం వెను గుమట్ల గ్రామానికి చెందిన జి రాజేశ్వర్ రెడ్డి లను కలసి శుభాకాంక్షలు తెలిపిన అడ్వకేట్ పాదం తిరుపతి. ఈ కార్యక్రమంలో హై కోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ మాజీ కార్యవర్గ సభ్యుడు ఎ జి పి వెల్ముల భరత్ కుమార్ పాల్గొన్నారు.

## బిసి పోరు గర్జనలో పాల్గొన్న తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :




డిల్లి జంతర్ మంతర్ వద్ద బిసి సంఘాల ఆధ్వర్యంలో బిసి బిల్లులను 42 శాతం రిజ్వేషన్లు పార్లమెంట్ లో ఆమోదించాలని చేపట్టిన బిసి పోరు గర్జనలో తాజామాజీ మున్సిపల్ చైర్పర్సన్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతు బిల్లులను పార్లమెంట్ లో ఆమోదించి, తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.

# నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

చందుర్తి ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



చందుర్తి లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మండల కేంద్రానికి చెందిన చింతపల్లి సరోజన (78)అనే వృద్ధురాలు బుధవారం మృతి చెందింది. పోలీసుల,గ్రామస్తుల కథనం ప్రకారం సరోజన 31మార్చి న తన కుమారుడైన వెంకటేశ్వర్ రావు తో ద్వి చక్ర వాహనం పై చందుర్తి నుండి వేములవాడ కు వెళ్తుండుగా మండల కేంద్రం శివారులో కారు డి కోనడం తో సరోజన తలకు బలమైన గాయం తగలడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు.ఈ సంఘటన పై మృతిరాలి బంధువు కారంగుల మధు సుధన్ రావు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంజయ్య తెలిపారు. మృతి రాలికి ఒక కుమారుడు, కూతురు ఉన్నారు.

## మైనర్ బాలుడు పై కేసు నమోదు

చందుర్తి ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

చందుర్తి మండలం బండపల్లి గ్రామ శివారులో మంగళవారం అజాగ్రత్త ద్విచక్ర వాహనం నడిపి ఆటోను ఢీకొట్టిన సంఘటన లో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై అంజయ్య బుధవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని బండపలి గ్రామానికి చెందిన మల్యాల జాషువా ద్విచక్ర వాహనంపై బండపల్లి నుంచి వేములవాడ వైపు వెళ్లుతుండగా, వేములవాడ నుంచి బావుసాయిపేట గ్రామం వైపు వస్తున్న ఆటోను ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టాడు. ఈ సంఘటనలో కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి గెంటే ప్రశాంత్ కు గాయాలు కాగా జంగం ప్రసాద్ ఇచ్చిన పిర్యాదు మేరకు జాషువా పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన శివంది దేవయ్య (46) స్థానిక పశువైద్యశాలలో సబార్డినేట్ గా పనిచేస్తున్నారు. దేవయ్యకు చెందిన గ్రామ శివారులోని నాలుగు ఎకరాల భూమిలో పంట పొలము సాగు చేస్తున్నారు. వరి చేలుకు నీరందకపోవడంతో వ్యవసాయబావిని పూటిక తీయిస్తున్నాడు. పనులు ఎంతవరకు వచ్చాయో చూసే క్రమంలో దేవయ్య ప్రమాదవశాత్తు బావిలో పడి తీవ్ర గాయాలు అయ్యాయి. తక్షణము ఆసుపత్రికి తరలించినప్పటికీ లాభం లేకపోయింది. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య శంకరవ్వ ఇరువురు కూతుళ్లు ఒక కుమారుడు కలిగి ఉన్నారు.

## గ్రూప్ I ర్యాంకర్‌ను అభినందించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



గ్రూప్1 పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన మంథనికి చెందిన విద్యార్థిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తన ఛాంబర్‌లో తనను కలిసిన గ్రూప్ 1 అభ్యర్థి జక్కుల అరుణ కుమార్‌ను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 పోటీ పరీక్షల్లో మంథని మండలం ఖాన్ సాయి పేట గ్రామానికి చెందిన జక్కుల అరుణ కుమార్ రాష్ట్రస్థాయిలో 114వ ర్యాంకు, మల్టి జోనల్ 1 స్థాయిలో 64వ ర్యాంకు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంతోషం వ్యక్తం చేస్తూ సంబంధిత విద్యార్థిని, అతని తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, తల్లిదండ్రులు మల్లేశ్వరి , లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**కోరుట్ల, ప్రభాతవార్త**

తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనీల్ లు అన్నారు. పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ వద్ద సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్యుడిగా జన్మించి ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న అన్నారు. పాపన్న తెలంగాణలో అనేక కోటలను నిర్మించి ఢిల్లీ సుల్తానులను, మొగులులను ఎదిరించారన్నారు. 17 శతాబ్దంలోనే పాపన్న గౌడ్ బహుజనుల కోసం పోరాడారన్నారు. నాటి పాలకులను ఎదిరించి, సామాన్యులకు న్యాయం జరిగేలా పోరాటం చేసిన గొప్ప యోధుడని కొనియాడారు. స్వయంగా సొంత రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని పాలన సాగించారన్నారు. ఛత్రపతి సమకాలికుడిగా గుర్తింపు పొందాడని, శివాజీ ముస్లిం పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాటం చేసాడో, పాపన్న తెలంగాణాలో ముస్లిం పాలన అంతానికి పోరాటం చేసారన్నారు. 1724 వరకు మొగల్ చక్రవర్తి అయిన ఔరంగజేబు



సైన్యానికి వ్యతిరేకంగా పోరాడారని, పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయదుర్గాలు నిర్మించాడన్నారు. సాధారణ వ్యక్తి నుంచి రాజుగా ఎదిగి అనేక కోటలను స్వాధీనం చేసుకున్న వ్యక్తిగా బహుజన రాజుగా చరిత్ర పుటల్లో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు తోడేటి విజయ్, బూరుగు లక్ష్మీనారాయణ, మద్దుల గంగాధర్, పోతుగంటి శ్రీనివాస్, గంగాధరి రాజేందర్, పోతుగంటి రవి, కోట అశోక్, బట్టు శేఖర్, బట్టు సత్యం, ఆదివల్లి మహేష్, లవకుమార్, వై ఎస్. గౌడ్, హన్మాండ్లు, కృష్ణ, రామకృష్ణ, నర్సయ్య, లక్ష్మీ నారాయణ, సుధవేణి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కథలాపూర్ (ఏప్రిల్ 2 (ప్రభాతవార్త)**



హైదరాబాద్ లో గల సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ ను పెట్టుకున్నారా అని బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి లోక బాపు రెడ్డి బుధవారం ఆయన ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అన్నారు.సెంట్రల్ యూనివర్సిటీకి సంబందించిన 400 ఎకరాల భూములను వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.... బీదిగే విద్యార్థులపై విచక్షణ రహితంగా పోలీసులు జరిపిన లాఠీ చార్జిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు... రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు అంటే భయమని ఉగాది పండుగ రోజున,కోర్టులకు సెలవు ఉన్న రోజులు విద్యార్థులను అరెస్టు చేయడం అరాచకం అన్నారు. ఉగాది పండుగ రోజున విద్యార్థులపై పోలీసులు దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఇచ్చిన బహుమానమని అని అన్నారు..విద్యార్థుల భవిష్యత్తును బలి తీసుకొని 400 ఎకరాలు అమ్మేందుకు ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు విద్యార్థుల గలాన్ని అణిచివేయడం ప్రజాస్వామ్యానికి వెన్నుపోటుగా పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులను అణగదొక్కడమే కాంగ్రెస్ విధానమా అని ఆయన ప్రశ్నించారు. యూనివర్సిటీల భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు...ప్రజలు అన్ని గమనిస్తున్నారని ,విద్యార్థులు రాబోయే రోజుల్లో మంచి గుణపాఠం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెప్తారని ఆయన అన్నారు...ఈ కార్యక్రమం లో వారి వెంట భూషన్ రావు పేట్ మాజీ ఎంపీటీసీ కొండ ఆంజనేయులు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిట్ల శంకర్,పురుకుటపు గంగారెడ్డి, సూర్నేని వినోద రావు, గడ్డం శేఖర్ రెడ్డి, బద్ధం మహేందర్, మునుకు భాస్కర్ రెడ్డి,కరిపెల్లి అంజయ్య,జావిడి తిరుపతి,మున్క శ్రీనివాస్,మునుకు కృష్ణారెడ్డి, కారంగుల రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

# జిర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభం

**భీమారం, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో జిర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చౌరస్తా వద్ద ప్రయాణికులకు వేసవి కాలంలో చల్లటి మంచి నీళ్లు అందించాలని ఉద్దేశంతో జిర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మార్వో గోలి రవి కిరణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఏనుగు రమేష్ రెడ్డి లు ప్రారంభించారు. రోజు రోజుకు ఎండ ప్రభావం ఎక్కువ అవుతున్న దృష్ట్యా ప్రయాణికులు వడదెబ్బకు గురికాకుండా ఉండాలని ఇలాంటి చలి వేంద్రాలు పెట్టడానికి ముందుకు వచ్చిన జిర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు అంగడి ఆనంద్ కుమార్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజిరెడ్డి, డైరెక్టర్ పల్లి భీమయ్య, పాక్స్ చైర్మన్, కానుగంటి శ్రీనివాస్, భీమరం కాంగ్రెస్ పార్టీ



గ్రామ శాఖ అధ్యక్షులు బక్కూరి నరేష్, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మడి రవి, మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్, జిల్లా నాయకులు లక్ష్మణ్, మునజ కిషన్ మాజీ సర్పంచ్ బాలసాని మారుతి, మాజీ సర్పంచ్ వెంకటేశం, మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి, దాసరి శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊర్మట్ల నర్సయ్య, మార్గం నర్సారెడ్డి, తెలు నరేష్ అజయ్, చారి,రాజేష్, ధోని పాలా శంకర్, గంగాధర్,మెట్టు దాస్, సాల్మన్,యూత కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మేన ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర బృందం గ్రామ అభివృద్ధి పనుల పరిశీలన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వంచే నియమింపబడిన కేంద్ర త్రాగు నీరు, పారిశుధ్య మంత్రిత్వ శాఖా అధికారుల పరిశీలనా బృందం మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ అభివృద్ధి పనులను పరిశీలించారు.. ఈ పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర స్వచ్ఛభారత్ మిషన్ డైరెక్టర్ సురేష్ బాబు గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఇంకుడు గుంతలను, పారిశుధ్య పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో వచ్చిన స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు పట్ల వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యం.రఘువరన్, కేంద్ర బృంద సభ్యులు కె. శ్రీనివాస్, డిప్యూటీ సెక్రటరీ, సెక్షన్ అధికారి నితిన్ వర్మ, కన్సల్టెంట్ జైపాల్ దక్స్, ఎంపీడీఓ. రామకృష్ణ, ఎంపీవో కృపాకర్, ఎస్ బి ఎం కన్సల్టెంట్ హరిణి, చిరంజీవి,ఏకేపీ ఏపీఎం శంకర్,పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, పృథ్వీ,నరేష్, ఎస్ హెచ్ జి సిబ్బంది, మహిళలు, గ్రామ స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## కోరుట్ల మున్సిపాలిటీ ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

మున్సిపల్ ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ బిఎస్. లత, మున్సిపల్ కమీషనర్ తి. మారుతి ప్రసాద్ ల ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోనీ కిరాణా షాపులు, బేకరీలు, ఇతర దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా రూ. 11వేలు రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. లేనిచో ఎస్ డబ్ల్యు ఎం 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, వార్డ్ ఆఫీసర్ జగదీష్,అనిల్, హేమంత్ మున్సిపల్ సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.

## సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ జాయింట్ ట్రెజరర్ గా సురేందర్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



కోరుట్ల పట్టణానికి చెందిన కటుకం సురేందర్ అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ యందు సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ జాయింట్ ట్రెజరర్ గా ఎన్నుకున్నట్లు సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ అల్లె శరవణన్ తెలిపారు. ఎన్నిక సందర్భంగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అల్లె బాల గంగాధర శాస్త్రి, క్లబ్ ప్రతినిధులు కటకం రాజేంద్రప్రసాద్, బండ్ల గజానంద్, కటుకం రాజశేఖర్, నాగేశ్వరరావు, పాటిల్ ధరందీప్ , బెల్లాల ఎల్లారెడ్డి, గోనే శ్రీహరి, కటకం మల్లికార్జున్ , క్యాతం ప్రసాద్ లు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## వైభవంగా నాగులమ్మ జాతర మహోత్సవం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త**



కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామంలో నాగులమ్మ జాతర మహోత్సవం గ్రామ పురోహితులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ వైదిక నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే మూల మూర్తులకు ఫల పంచామృత అభిషేకాలు పుణ్యహ వాచానం, కలశ స్థాపన, శివ పార్వతుల కళ్యాణం, ఆనంతరం స్థాపిత దేవతా హోవనాలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు మరియు బీజేపీ నాయకులు భోగ శ్రావణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ కమిటి సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత పేర్కొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా అదనపు కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయాలు గొప్పగాని చిన్నతనంలోనే ఐక్యమత్యంతో శత్రువులను ఓడించి ఘను విజయాలు సాధించారన్నారు. ఆయన అశయాలు, తన విజయాల స్ఫూర్తిగా తీసుకొని, ఆయన ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ బీసి అభివృద్ధి అధికారి , జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చంద్ర శేఖర్ గౌడ, గౌడ సంఘ ప్రతినిధులు, బిసి,ఎస్సి మరియు ఎస్టీ కుల సంఘాల ప్రతినిధులు, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## వీర హనుమాన్ విజయ యాత్రను విజయ వంతం చేయాలి

జగిత్యాల టౌన్ ప్రభ వార్త:



వీర హనుమాన్ విజయ యాత్ర కార్యక్రమంను విజయ వంతం చేయాలని పట్టణంలోనీ 1 వ వార్డులో హనుమాన్ దేవాలయం వద్ద భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏప్రిల్ 7న విశ్వాహిందూ పరిషత్ భజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీర హనుమాన్ విజయ యాత్రకి మాలదారులకి, భక్తులకి ఆహ్వాన కార్యక్రమంలో భాగంగా 1 వార్డులో హనుమాన్ దేవాలయం, తహశీల్ చౌరస్తా వద్ద వీర హనుమాన్ విజయయాత్ర కరపత్రాలు పంపిణీ చేశారు. హిందువులందరు ఈ శోభాయాత్ర లో అధిక సంఖ్యలో విచ్చేసి ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్, కుమార్,చీట్ల గంగాధర్, సింగం గంగాధర్, నారేందుల శ్రీనివాస్, వేముల పొచమల్లు, ఎడమల వెంకట్ రెడ్డి, బండారి మల్లికార్జున్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి సంఘం బలోపేతానికి ప్రత్యేక కృషి

**జిల్లా అధ్యక్షుడు మామిడి పెల్లి కృష్ణ**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



కుమ్మరి సంఘం బలోపేతానికి మరింత కృషి చేస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి పెల్లి కృష్ణ అన్నారు. కుంభార సశక్తి కరణ్ కార్యక్రమంలో భాగంగా గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకంలో ఆధునిక యంత్రంపై కుండలు తయారీలో శిక్షణ పొందిన 20 మంది లబ్ధిదారులకు ఖాదీ, గ్రామీణ పరిశ్రమ కమీషన్ ఆధ్వర్యంలో మంజూరైన యంత్రాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో ఉన్న కుమ్మరి సంఘం భవనంలో మాస్టర్ ట్రైనర్ ఉప్పులూటి వినయ్, జిల్లా అధ్యక్షుడు కృష్ణ చేతుల మీదుగా ఆధునిక యంత్రాలను పంపిణీ చేయడంతో పాటు శిక్షణ పొందిన సర్టిఫికేట్లను అందజేసి మాట్లాడారు. కుమ్మర కుల వృత్తిని బలోపేతం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి అమలు చేయనున్న పథకాల్లో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని కోరారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో కుమ్మరులు తయారు చేసిన కుండలను, ఇతర పాత్రలను విక్రయించేలా ప్రత్యేక స్టాల్స్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సంఘ భవన నిర్మాణం కోసం ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించడంతో పాటు వాల్మీకి రాసిన రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి ఐదు రోజుల్లో అందరికి అర్థం అయ్యే విధంగా రచించిన మహిళా కవయిత్రి కుమ్మర మొల్లమాంబ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి ప్రభుత్వమే జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలాపురం తిరుపతి, ఉపాధ్యక్షుడు రాధారపు దేవదాసు, రాజకీయ విభాగం అధ్యక్షుడు కల్లేటి రమేష్, వృత్తి విభాగం జిల్లా అధ్యక్షుడుమామిడిపెల్లి మహిపాల్, కోశాధికారి సిరికొండ రాజన్న, మెట్పెల్లి, ధర్మపురి డివిజన్ అధ్యక్షులు మర్రిపెల్లి శంకర్, రాదారపు రాజేశం, నాయకులు సిరికొండ శ్రీనివాస్, మొండయ్య, రమేష్, నరేష్, శేఖర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఐఎన్‌టిఎస్ఓ ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని చైతన్య టెక్నో పాఠశాలలో ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షలో 9వ తరగతి చదువుతున్న డి.మంజూష జాతీయ స్థాయిలో గ్రాండ్ ప్రైజ్ సాధించింది . అదేవిధంగా 5వ తరగతి విద్యార్థిని యస్.అక్షర ప్రథమ బహుమతి 6వ తరగతి విద్యార్థిని అయిన యన్. నిత్య జాతీయ స్థాయిలో రెండవ స్థానాన్ని, 3వ తరగతి విద్యార్థి అద్విత్ బద్రి మూడవ స్థానాన్ని,8వ తరగతి విద్యార్థి అయిన శివ శ్రీనికేష్, ఏడవ తరగతి విద్యార్థి టి.రోహిత్ 4వ స్థానాన్ని,, మరియు 9వ తరగతి కి చెందిన బి. శార్వాణి.. జె. గాయత్రి 4వ తరగతి కి చెందిన జె సంహిత 5వ స్థానాన్ని గెలుపొందారు. అంతేకాకుండా 139 మంది విద్యార్థులు స్వర్ణ పతకాలను మరియు మెరిట్ సర్టిఫికెట్లను సాధించారు. అనేకమంది విద్యార్థులు చక్కని ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. సచిన్ విద్యార్థులను అభినందించి ఇలాంటి బహుమతులు మరెన్నో గెలవాలని ఆశించారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన విద్యార్థుల తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మేడం స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు , ఏ జి ఏం రాజు , జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ నాగరాజు, అకాడమిక్ డీన్ బిడారి శ్రీనివాస్, ఐపిఎల్ ఇంచార్జ్ కిరణ్, ఐ ఎన్ టి ఎస్ ఓ ఇన్చార్జ్ మురళి, ప్రైమరీ ఇంచార్జ్ స్వాతి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా , ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారికి సన్మానం


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారిగా డాక్టర్ కే వేణుగోపాలరావు మంగళ వారం పదవి బాధ్యతలు చేప ట్టారు జిల్లా పశువైద్య కార్యాల యంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసి యేషన్ జగిత్యాల జిల్లా తరఫున బుధవారం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సహాయ సంచాలకులు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ హాజరయ్యారు జిల్లా అధ్యక్షులు కందుకూరి పూర్ణచందర్ ఉపాధ్యక్షులు గరిగంటి రవి కార్యదర్శి నాగేందర్ రెడ్డి కోశాధికారి గణేష్ ఇతర సంఘ సభ్యులు కేంద్ర రాష్ట్ర సంఘ నాయకులు ఎలిగేటి రవీందర్ ఆనందం రాజకుమార్ కార్యాలయపు సూపర్డెంట్ అశోక్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ శైలజ ఉద్యోగులు ఎం శ్రీనివాస్ బాబు లచ్చయ్య వెంకటరమణ గంగాధర్ చారి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



శ్రీ చైతన్య విద్యాసంస్థల వారు నిర్వహించిన జాతీయస్థాయి లో ఐ .ఎన్. టి. ఎస్. ఓ ఒలంపియాడ్ టెస్ట్ లో ఫైనల్ రిజల్ట్ ఫలితాలు బుధ వారం వెలువడ్డాయి. ఈ ఒలంపియాడ్ టెస్టులో జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్డులో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు.. ఈ ఒలంపియాడ్ టెస్ట్ విభాగాలలో ఎం. టి. ఎస్. ప్రథమ బహుమతి వాసం శ్రీవల్లి 8వ తరగతి,ఇ. టి. ఎస్. ఓ లో ద్వితీయ బహుమతి భంద్ర తేజస్విని 7వ తరగతి, ఎం. టి. ఎస్ .ఓ లో తృతీయ బహుమతలు జున్ను అనన్య 6వ తరగతి బెండల ద్రితి 6 వ తరగతి , ఎస్. టి. ఎస్. ఓ లో నాలుగో బహుమతి సొంతి నిత్య 8 వ తరగతి , ఎం. టి. ఎస్. ఓ లో ఐదవ బహుమతి వెగ్యారపు యశ్వంత్7వతరగతి విద్యార్థులు బహుమతులు సాధించారు. అలాగే కన్సోలేషన్ , గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్ పొందిన విద్యార్థులు 37 అలాగే ఇతర విభాగాల్లో గోల్డ్ మెడల్స్ , మెరిట్ సర్టిఫికెట్ పొందిన విద్యార్థులు 64 మంది ఘన విజయం సాధించారని ప్రిన్సిపల్ మాధురి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాదిరి మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం పొందినటువంటి విద్యార్థులను అభినందించారు. అలాగే ఈ ఘన విజయానికి సహకరించిన ఉపాధ్యాయుల బృందాన్ని కూడా అభినం దించారు. ఇక ముందు కూడా ఇలాంటి ఎన్నో ఘన విజయాలూ సాధించాలని, మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు, ఏజీఎం. రాజు, ప్రిన్సిపాల్ మాధురి, పాఠశాల అకాడమిక్ డీన్ నరేష్, ఐ .ఎన్. టి .ఎస్ ఓ ఇంచార్జి అంజలి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

### ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకం అమలు చేయడం చారిత్రాత్మకమని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని బుధవారం మెట్ పల్లి పట్టణంలోని 13వ వార్డు రేగుంటలో గల రేషన్ దుకాణంలో మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకు వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 3 కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. అంతే కాకుండా ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పీజీ కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని తెలిపారు. కాగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి తహసీల్దార్ ఆర్. శ్రీనివాస్,ఆర్ ఐ ఉమేష్, ఎడ్మాల లక్ష్మారెడ్డి ట్రస్ట్ చైర్మన్ కొమ్ముల సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ చేసిన ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసిన భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పట్టణంలోని రేషన్ పంపిణీ షాప్ వద్ద బుధవారం పాలాభిషేకం కార్యక్రమం బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు హాజరయ్యారు.ఈసందర్భంగా యాదగిరి బాబు మాట్లాడుతూ.. కరోనా సమయం నుంచి గత 6 సంవత్సరాలుగా దారిద్రరేఖకు దిగువన ఉన్న దేశ ప్రజలందరికీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉచితంగా రేషన్ సరుకులు పంపిణీ చేస్తు, ఇప్పటినుంచి సన్న బియ్యాన్ని ఇవ్వడం గర్వించదగ్గ విషయమని పేద ప్రజలు ఈ సన్న బియ్యాన్ని తినాలని దృడనిశ్చయంతో ఈ పథకాన్ని అమలుపరిచినందుకు నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్, దొనికెల నవీన్, గుంటుక సదాశివం, వెంకట్ రెడ్డి, ఇల్లెందుల కృష్ణమాచారి, కొలెపు శ్రీనివాస్, సుంకేటి విజయ్, తోకల సత్యనారాయణ ,సుంకే అశోక్ , కలిగోట శ్రీకాంత్, లోలపు అనిల్, బొడ్ల ఆనంద్, దండికే



నరసయ్య, రమేష్ యాదవ్, భీమనాతి విజయ్, మొగిలిపాక రాజయ్య, బిజెపి నాయకులు ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

### -జువ్వాడి కృష్ణారావు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేదల ప్రభుత్వమేనని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు, ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, వర్షకొండ ఇబ్రహీంపట్నం తదితర గ్రామాల్లో బుధవారం ప్రభుత్వం ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించగా, జువ్వాడి కృష్ణారావు పాల్గొని పేదలను ఉద్దేశించి మాట్లాడారు. నిరుపేదలకు కూడా సన్న బియ్యాన్ని ఇవ్వాలని ఉద్దేశంతో రేవంత్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఉన్నత వర్గాలకే దక్కకుండా పేదవారిని కూడా దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డబ్బా మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, జాన శంకర్, డబ్బా మాజీ ఉపసర్పంచ్ భూస రాజేశ్వర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, తేలు రమేష్, సల్వాల రాజేశ్వర్, గోపి రాజేందర్, శ్రీధర్, దుద్దుల లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6 నుంచి సామాజిక న్యాయం సాధన క్యాంపెయిన్

### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు

గోదావరిఖని, ప్రభాతవార్త:




సమాజంలో అన్ని రకాల దోపిడీ, అణిచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి, వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారి సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సిఐటియు పనిచేస్తున్నదని, అందులో భాగంగా ఈ నెల 6 నుంచి సామాజిక న్యాయం సాధన క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు అన్నారు. సిఐటియు జిల్లా విస్తృత సమావేశం గోదావరిఖని శ్రామిక భవన్‌లో బుధవారం జరిగింది, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్!! ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధన క్యాంపెయిన్‌లో భాగంగా ఏప్రిల్ 6న కార్మిక ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే వర్ధంతి నుండి ఏప్రిల్ 14 న భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 10న శ్రామిక మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఉద్యమ నేత విమల రణదీవే జయంతి, ఏప్రిల్ 11న భారతీయ సామాజిక సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించాలని, ఈ క్యాంపెయిన్ సందర్భంగా సమకాలీన పరిస్థితుల్లో భారత రాజ్యాంగం అంబేద్కర్‌కార్మిక వర్గ కర్తవ్యం అనే అంశంపై సదస్సులు, సెమినార్లు జిల్లా, పట్టణ,మండల కేంద్రాల్లో నిర్వహించాలని, ఏప్రిల్ 8, 9, 10 తేదీల్లో సామాజిక ఉద్యమ సంఘీభావ నిధిని కార్మికుల్లో, ఉద్యోగుల్లో విరివిగా సేకరించాలని అన్నారు. మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుల కుమారస్వామి, ఎరవెల్లి ముత్యంరావు, నాయకులు మెండె శ్రీనివాస్, ఎన్. బిక్షపతి, జి. జ్యోతి, ఎం. రామాచారి, డి. కొమరయ్య, సిపెళ్లి రవీందర్, తాండ్ర అంజయ్య, చిప్పకుర్తి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి చేస్తా

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ పట్టణాన్ని రంగాలలో అభివృద్ధిచేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావు అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక పూసల రోడ్డులో రాజీవ్ రహదారి నుండి పూసాల వరకు రూ.1.50 కోట్లతో నిర్మించ తలపెట్టిన రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోడ్డు పై డివైడర్ తో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పట్టణంలో అన్ని ప్రధాన రోడ్లను, కూడలిలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు.శివాలయం నుండి శాంతినగర్ వరకు, అంబేద్కర్ చౌరస్తా నుండి శాంతినగర్ వరకు రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. పూర్తి పారదర్శకంగా పనులు చేపడుతున్నట్లు చెప్పారు.పట్టణంలో రోడ్ల వెడల్పుకు సహకరించిన ఆయా ఇంటి యజమానులను ఆయన అభినందించారు. ప్రజల సౌలభ్యం కోసమే రోడ్ల వెడల్పు చేపట్టడం జరిగిందని, ప్రజలందరూ అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశంలో చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, కాంగ్రెస్ లీడర్లు బిరుదు కృష్ణ, చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురుకు శుద్ధ జల ఆర్వో ప్లాంటు వితరణ

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:




సమాజంలో పలువురికి ఉపయోగపడే స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేట్ అట్లంట తెలంగాణ సొసైటీ అట్లాంటా అమెరికా సౌజన్యంతో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర మెట్పల్లి యందు విద్యార్థుల తాగునీరు అవసరం గుర్తించి ఆర్వో శుద్ధ జల ప్లాంట్ పాఠశాలలో అమర్చడం జరిగింది. 500 లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంకు, గంటకు 100 లీటర్ల మంచినీటిని అందించే ప్లాంటు సుమారు రూపాయలు 50,000 విలువ కలిగినది పాఠశాలకు అందజేయడం జరిగింది. గ్రేట్ అట్లాంట తెలంగాణ సొసైటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ చంద్రశేఖర్ అల్గాటి, ప్రెసిడెంట్ నవీన్ బత్తిని, చైర్మన్ నవీన్ ఉజ్జిని అండ్ జి ఏ టి ఎస్ టీం సహకారంతో స్థానిక వెల్లుల్ల గ్రామ వాస్తవ్యులు బత్తిని శంకర్ గౌడ్ సారథ్యంలో, రాచకొండ యాదగిరి ,మిట్టపెల్లి సాయికుమార్ సమక్షంలో, ఏం చంద్రశేఖర్ మండల విద్యాధికారి మెట్ పల్లి చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు కె నారాయణకు ఇవ్వడం జరిగింది. 300 కు పైగా విద్యార్థులు అభ్యసిస్తున్న తమ పాఠశాలకు ఆరోఓ వాటర్ ప్లాంట్ అందించడం పట్ల ప్రధానోపాధ్యాయులు కె నారాయణ జి ఎ టి ఎస్ !! టీమ్ అట్లాంటా అమెరికా గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే నారాయణ ప్రధానోపాధ్యాయులు,ఏం చంద్రశేఖర్ మండల విద్యాధికారి మెట్పల్లి, బత్తిని శంకర్ గౌడ్ వెల్లుల్ల,రాచకొండ యాదగిరి,మిట్టపల్లి సాయికుమార్, ఉపాధ్యాయులు మద్దిరాల గణేష్ బత్తుల శివప్రసాద్, నారంబట్ల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి ప్రజలకు అందిస్తున్న సన్న బియ్యం

..ముస్తాబాద్ ఏప్రిల్ 02 ప్రభాత వార్త

ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కట్కూరి బిక్షపతి రేషన్ షాపులో రేషన్ బియ్యంను మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి.పార్టీ నాయకులు లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేశారు అలాగే వారు మాట్లాడుతూ. దేశం లోనే మొట్ట మొదటి సారి మన ర్నాష్ట్రలో మన ప్రజా ప్రభుత్వం లో ఉగాది పండుగ రోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టి ప్రతి పేద మధ్యతరగతి వారికి నిజమైన పండుగను జీవితకాల ఆనందాన్ని నింపిన మన ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. గత ప్రభుత్వం దొడ్డు బియ్యం అందించడం వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలు ఆ బియ్యాన్ని వండుకోవడం కోసం నానా తిప్పలు పడేవారని అన్నం ముద్దలు ముద్దలుగా అవ్వడం వల్ల తినడానికి కూడా పనికిరాకుండా ఉండేవని అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే పేద మధ్యతరగతి కుటుంబాలు కూడా డబ్బున్న వారు తినే బిపిటి బియ్యం కడుపునిండా తినే విధంగా ఈ పథకం ప్రారంభించడం హర్షించదగ్గ విషయం అన్నారు , పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉంటుందని అన్నారు. రైతులకు కూడా ఈ



సందర్భంగా మా విన్నపం సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించే విధంగా ప్రతి క్వింటాలకు 500 రూపాయల బోనస్ ను అందిస్తుంది కావున రైతులు తప్పకుండా సన్న వడ్లు పండించాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు దీటి నర్సింలు ఆగుళ్ల రాజేశం ఉచ్చిడి బాల్ రెడ్డి దుబ్బాక రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల విజయ్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్ బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్ సీనియర్ నాయకులు సద్ది మధు కొండయ్య నల్ల బాలెళ్ళు తలారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# 4న పెద్ద ఎత్తున ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం

...ముస్తాబాద్ ఏప్రిల్ 02 ప్రభాత వార్త

ర్తాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ముదిరాజ్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పెద్ద ఎత్తున ముదిరాజ్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మాతృశ్రీ గార్డెన్ లో విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ముదిరాజ్ సభ్యులు కుల బంధువులు ముదిరాజ్ జిల్లా కుల కమిటీ సభ్యులు. పాలకవర్గం పెద్దలు యువకులు గ్రామాల నుంచి తరలివచ్చి ముదిరాజ్ అందరం ఐక్యమత్యంతో కలిసి ముస్తాబాద్ పట్టణ చౌరస్తా వివేకానంద స్వామి అంబేద్కర్ చౌరస్తా వద్ద పూలమాలవేసి. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి పూలమాలవేసి అక్కడి నుంచి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిట్ల



రామ్ గోపాల్ , జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్ , జింక మల్లేష్ మండల ఉపాధ్యక్షుడు, మండల కార్యదర్శి గీత బిక్షపతి , సహాయ కార్యదర్శి రంజాన్ రమేష్ , పుల్లూరు శీను తదితరులు పాల్గొన్నారు.

## భాజపా జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీకి సన్మానం

వీర్నపల్లి ప్రభాత వార్త



భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన అధ్యక్షులుగా రెడ్డబోయిన గోపి ఎన్నికైనందున బుధవారం రోజు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వీర్నపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తౌటు అజయ్ , బోయిని రవి,తౌటు పెద్దులు,పెడతనపల్లి శేఖర్,పిట్ల ముత్యం, తౌటు అంజయ్య, బోయిని లింబయ్య, గుమ్మడి రాజేశం, పిట్ల నాగరాజు, మండపల్లి రవి, తౌటు శ్రీకాంత్, రాజం చాట్ల, దేవరాజ్,శేఖర్, చొప్పరి రాజం, కాజి బాబు,లింగం,రాకేష్, బాలయ్య, చంద్రయ్య,వీర్నపల్లి మండల భాజపా అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్, సుధాకర్,శేఖర్,లింబాద్రి, మాలోత్ ప్రకాష్ నాయక్, భట్టు పిర్యా తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా జై భీమ్,జై బాపు,జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమం

.తంగళ్ళపల్లి,ప్రభాత వార్త.



తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోజై భీమ్,జై బాపు,జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమం అట్టహాసంగా ప్రా ర ం భ మైంది.అంబేద్కర్ విగ్రహానికి మండల కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి ,పార్టీ జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అంబేద్కర్ చౌరస్తా నుండి గ్రామంలోని వాడ,వాడలో తిరుగుతూ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని ప్రజలకు కాంగ్రెస్ నేతలు వివరించారు.గత బీఆర్ఎస్, ప్రస్తుత బీజేపి పాలనలో రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా పరిపాలన చేస్తున్నారని వారు ఆరోపించారు.బిజేపి,బిఆర్ఎస్ పార్టీలు రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నాయని,రాజ్యాంగాన్ని గౌరవిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందనీ ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర సాగింది.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## సన్న బియ్యం ప్రజా పంపిణి కార్యక్రమం పరిశీలన

వీర్నపల్లి ప్రభాత వార్త //

మండల కేంద్రంలో బుధవారం రోజు స్థానిక ఎమ్మార్వో ముక్తర్ పాషా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మాకంగా చెప్పట్టిన పథకం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణి చేస్తున్న సందర్బంగా ప్రజా పంపిణి చౌకధరల దుకాణాన్ని పరిశీలించారు సన్న బియ్యం నాణ్యతను , అలాగే ఇ పాస్ మిషన్ పనితీరు , స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు ఈ సందర్బంగా కార్యక్రమనికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్,మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్, ఆర్ ఐ శివరామకృష్ణ,బాబాయి చెరువు గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ తదితరులు ఉన్నారు



# సిరిసిల్ల వార్త

## నిరుపేద కుటుంబానికి మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య బియ్యం వితరణ

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు చింతచెట్టు పై నుండి పడి మృతి చెందిన బంటు ఆనందం కుటుంబానికి మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య బియ్యం వితరణ చేశారు. అలాగే గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పూర్మాని కనక లక్ష్మి ౖ లక్ష్మారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి లు 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య మాట్లాడుతూ గ్రామాలలో అంతక్రియలు చేసుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం కింద 20,000 అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్నే బాలయ్య,మాజీ సర్పంచ్ గోడిసెల నీరజ,ఎల్లయ్య, తాటిపాముల శ్రీనివాస్, గొడిసెల తిరుపతి, దేవయ్య, సత్తు రామ్ రెడ్డి, చంద్రమౌళి ,న ఎరే ష్ ,వ ఎల్ల య్య ,బాబు,కనకయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెస్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సెస్ వినియోదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తుందని సెస్ ను బదనాం చేయవద్దని సెస్ చైర్మన్ చిక్కల రామారావు అన్నారు. బుధవారం సెస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ సహకార విద్యుత్ సంస్థ పాలకవర్గం నాణ్యమైన పారదర్శకమైన సేవలను అందిస్తుందన్నారు. సంఘాలను బలవంతం చేసి ఇబ్బందులు గురి చేయడం కాదని కోర్టు రూల్స్ ప్రకారం నడుచుకోవడం జరుగుతుందన్నారు. అందరం కలిసి సొసైటీని కాపాడుకోవాలని అన్నారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ వంటి సంస్థల కన్నా సెస్ సంస్థ చక్కగా పనిచేస్తుందని అన్నారు. గత పిఆర్సి సమావేశంలో 30 హెచ్ పి ఉచిత కరెంటు అందించాలని కోరడం జరిగిందన్నారు. ఇప్పుడు 25 హెచ్ పీ ఉచిత కరెంటు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన వారందరికీ నాణ్యమైన విద్యుత్ ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తూ లాభాల బాటలో నడిచే విధంగా పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. 165 కోట్ల బకాయిలు ఉన్న ఎవరిని ఒత్తిడి చేయడం లేదన్నారు. సెస్ లో సిబ్బంది అధికారులు లేకున్నా నాణ్యమైన పారదర్శకమైన సేవలను అందిస్తున్నామని అన్నారు. ఉద్యోగాలను భర్తీ చేయాలన్న ఆర్ సి ఎస్ ఆమోదంతోనే భర్తీలను నింపగలుగుతామని అన్నారు. చేసిన భోజనం చేయడం బెదిరించడం మానుకొని పాలకవర్గంతో కలిసి సహకార సంఘాన్ని కాపాడుకుందాం అని అన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సెస్ ఎండి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో బహుజన విప్లవ వీరుడికి నివాళులు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండల కేంద్రంలో తొలి తెలంగాణ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతిని బుధవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీఫ్లోర్ లీడర్,తాజ మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి తిరుపతి గౌడ్ పాల్గొని సర్వాయి పాపన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బహుజన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలుస్తుందని వారు అన్నారు.సర్వాయి పాపన్న గౌడ్ మొగల్ పాలనలోని అన్యాయాలను ఎదిరించి, బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి సామ్రాజ్యవాదంపై తిరుగుబాటు చేశారని, గోల్కొండను పాలించిన తొలి బహుజన చక్రవర్తిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. మొగల్ దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా అనాగరిక వర్గాలను ఐక్యం చేసి ప్రజాస్వామ్య భావజాలాన్ని ప్రచారం చేసిన ఆయన జీవితం నుంచి భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందాలని వారు ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు బండారుపల్లి చంద్రం, ముదిమాణిక్యం గౌడ సంఘం అధ్యక్షుడు ముంజ వెంకన్న, కల్లుగీత కార్మిక సంఘం జిల్లాఉపాధక్షులు బుర్ర శ్రీనివాస్, జిల్లా నాయకులు బుర్ర పరశురాములు, సుందరగిరి గౌడ సంఘం ఉపాధ్యక్షులు కక్కెర లక్ష్మీ మనారాయణ, మైనార్టీ నాయకులు సర్వర్ పాషా, తాళ్లపల్లి భాస్కర్, బూరుగు సంజీవ్, బండారుపల్లి శ్రీనివాస్, బుర్ర సమ్మయ్య, బండారుపల్లి రాయమల్లు,పచ్చిమట్ల లింగమూర్తి, బుర్ర సదానందం, కాటం అనిల్, బండారుపల్లి తిరుపతి, బుర్ర సంపత్, కక్కెర రాములు



## పేద ప్రజల కడుపు నింపడానికే సన్నబియ్యం..

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి...

**మానకొండూర్, ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని పేద ప్రజల కడుపు నింపడానికే కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పథకాన్ని అందించడం దేశ చరిత్రలోనే చరిత్రత్మకమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మానకొండూరు మండల కేంద్రంలో ని రేషన్ షాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా మానకొండూరు మండల కేంద్రంలో ప్రారంభించారు. ముందుగా జై బాపు.. జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ ని బదనం చేయడమే పనిగా బిజెపి పార్టీ పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ పేదల సంక్షేమం కోసం ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని కి శ్రీకారం చుట్టారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేవుడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులను అందజేస్తామని హామీ ఇచ్చారు. సన్న బియ్యం పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేశ్వరి, మండల నాయకులు పాల్గొన్నారు.



## రేషన్ షాప్ ఫ్లెక్సీలో పిఎం మోడీ ఫోటో పెట్టాలి

### -- తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కేంద్ర ప్రభుత్వం సన్న బియ్యం సబ్సిడీ అందిస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాము ఇచ్చినట్లుగా గొప్పలు చెప్పుకుంటుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ ఆరోపించారు. ప్రధాన మంత్రి ఫోటోను రేషన్ షాపుల వద్ద ఫ్లెక్సీలలో ప్రదర్శించాలని డిమాండ్ చేస్తూ కమలాపూర్ మండల బిజెపి శ్రేణులు కమలాపూర్ మండల తహశీల్దార్ కు మెమోరండంను సమర్పించారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్న సన్న బియ్యం పంపిణీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రెడిట్ తీసుకుంటుందని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదని, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. సన్న బియ్యం సబ్సిడీ



చేయడంలో కేంద్ర ప్రభుత్వం చేసిన సహకారాన్ని గుర్తించడానికి ప్రధానమంత్రి ఫోటోను ఫ్లెక్సీలలో ప్రదర్శించాలని, ప్రోటోకాల్‌ను అనుసరించకుండా ముఖ్యమంత్రి ఫోటోతో, ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబుతో రాష్ట్ర ప్రభుత్వం ఫ్లెక్సీలు పెట్టిందని బిజెపి నాయకులు విమర్శించారు. సన్నటి బియ్యం సబ్సిడీ ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం చేసిన సహకారాన్ని గుర్తించడానికి ప్రధానమంత్రి ఫోటోను ఫ్లెక్సీలలో ప్రదర్శించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్కూరి అశోక్ రెడ్డి, భూపతి ప్రవీణ్, తుమ్మ శోభన్ బాబు, బండి కోటేశ్వర్, ఇనుగాల రత్నాకర్, జెట్టి సారంగపాణి, బండారి సుధాకర్, పాక కుమారస్వామి, రాజ్ కుమార్, పసునూటి రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఆర్.ఎస్ రిబేటు సదుపాయం గడువు పొడిగింపు

### ఏప్రిల్ 30 వరకు చెల్లింపులకు అవకాశం

**కరీంనగర్ టౌన్ , ప్రభాత వార్త:**

అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణ, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ సదుపాయాన్ని పొడిగించిందని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మార్చి 31వ తేదీ నాటితో ఈ గడువు ముగియగా, ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగించిందని అన్నారు. జిల్లాలోని అర్హులైన వారందరూ ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించుకోవచ్చని సూచించారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఏప్రిల్ 30వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను, అనధికార లే ఔట్లను రాయితీతో కూడిన రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకున్నారని కలెక్టర్ వెల్లడించారు. వివిధ కారణాల వల్ల రెగ్యులరైజేషన్ చేసుకోలేకపోయిన వారి కోసం మరో అవకాశం కల్పిస్తూ రాయితీ సదుపాయం గడువును ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించిందని అన్నారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి, అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే వెసులుబాటు ఉందని కలెక్టర్ సూచించారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని, దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారందరు ఈ నెల 30వ తేదీ లోపు క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ప్రభుత్వం పొడిగించిన రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## పోరు గర్జనలో పాల్గొన్న ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో బిసిల పోరు గర్జన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు.

# హెచ్.సి.యు భూములను రక్షించండి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

సిపిఎం నాయకులను, అనుబంధ విద్యార్థి సంఘాల నాయకులను అక్రమంగా రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయ్యడ పట్ల బుధవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఎం నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, సిపిఎం పార్టీ ప్రజా సంఘాల, విద్యార్థి సంఘాల, నాయకులను, కార్యకర్తలను, అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించడం సరైన చర్య కాదన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించాలని, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టకూడదని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులను అరెస్టు చేయడం దారుణం అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన ముసుగులో నిర్బంధ పాలన సాగుతుందని, ప్రజా పాలన సాగడం లేదని, ప్రభుత్వ అధికార యంత్రాంగం పోలీసులను ఉసిగొల్పుతూ నాయకుల ఇళ్ళలోకి వెళ్లి అరెస్ట్ చేయడం, పోరాటాలు చేస్తున్న నాయకులను నిర్బంధించడం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్.సి.యూ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా రాత్రికి రాత్రే అడవులను తగలబెట్టడం మూలంగా వన్యప్రాణులు, జీవచరాలు మరణించాయని, యూనివర్సిటీకి చెందిన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అమ్ముకుంటుందని అన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, యూనివర్సిటీ భూములను పరిరక్షించేంత వరకు ఉద్యమాన్ని ఉధృతం చేసి అనేక విధాలుగా పోరాటాలు చేస్తామని అన్నారు. గతంలో విద్యార్థులకు ఇచ్చిన భూములను ఏ విధంగా లాక్కుంటారని ప్రశ్నించారు. యూనివర్సిటి భూములపై పోరాడుతున్న విద్యార్థి సంఘం నాయకులను అరెస్ట్ చేసి అక్రమ కేసులు బనయించారని, ఇది సరైంది కాదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోంకట చంద్రయ్య, మైస చేరాలు, అన్న ప్రశాంత్, రమేష్, అందేష్ రవి, ఎం. రవి, పొడిశెట్టి ప్రభు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

-- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి భూములను రక్షించాలి...

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి భూములను ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అభివృద్ధి పేరిట కట్టబెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ ఒకవైపు యూనివర్సిటి రిజిస్ట్రార్ భూములు తమవేనని, మరొక వైపు ప్రభుత్వం ఆ భూముల మీద పూర్తి హక్కులు మాకే ఉన్నాయని, ఇరువురి ఆరోపణల్లో ఏది నిజమో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జోక్యం చేసుకుని యూనివర్సిటి విద్యార్థులు చేస్తున్న ఆందోళన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను పరిష్కరించాలని యూనివర్సిటి విద్యార్థుల పక్షాన ఆయన గవర్నర్ కు విజ్ఞప్తి చేశారు.



# వలస కార్మికుల పిల్లలకు ఇంగ్లీషులో బోధ

## కార్మికులు పిల్లలను పాఠశాలకు పంపించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త:

వలస కార్మికుల పిల్లలు తల్లిదండ్రులతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవకాశం ఉన్నందున వారికి ఇంగ్లీషులో బోధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్ధంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతిలో చదువుతున్న సుమారు వంద మంది వలస కార్మికుల పిల్లలకు కలెక్టర్ పమేలా సత్పతి స్కూల్ బ్యాగులు, డ్రాయింగ్ బుక్స్, క్రేయాన్స్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రత్యేక తరగతుల్లో 500 మందికి పైగా కార్మికుల పిల్లలకు బోధిస్తున్నామని తెలిపారు. ఈ విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, డ్రాయింగ్ బుక్స్, క్రయాన్స్, స్టేషనరీ అందించామని తెలిపారు. వారు పనిచేస్తున్న ఇండస్ట్రీల యజమానుల సహకారంతో విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు అందజేస్తామని అన్నారు. వీరందరికీ మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామని అన్నారు. పిల్లలకు గణితంతో పాటు ఇంగ్లీష్ నేర్పించాలని ఆదేశించారు. కార్మికులు వారి పిల్లలను తప్పకుండా ఈ పాఠశాలలకు పంపించాలని కోరారు. కరీంనగర్ రూరల్ మండలంలో మొగ్ధంపూర్, బొమ్మకల్, చెర్లబూత్కూర్ ప్రభుత్వ పాఠశాలల్లో వలస కార్మికుల పిల్లలకు బోధిస్తున్నామని అన్నారు. కార్మికులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి ఎంఈఓ రవీందర్, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, భాగ్యలక్ష్మి ్మ పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ గర్ల్స్ ఇటెక్నో స్కూల్ ప్రథమోత్సవ్

## అట్టహాసంగా వార్షికోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

విద్యార్థులకు కళల పట్ల ఆసక్తి కలిగించాలని వాటిలో పాల్గొనటానికి ప్రోత్సాహం అందించి సమాజం పట్ల పట్టు సాధించే విధంగా ప్రణాళికలను రూపొందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో "ప్రథమోత్సవ్" పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ గర్ల్స్ ఇటెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు సంప్రదాయాన్ని పాటిస్తూ సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని ఆచరించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని విద్యార్థుల కేరింతల మధ్య అట్టహాసంగా ప్రారంభించారు. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్నటువంటి విషయాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా సాధన చేస్తూ విశ్లేషిస్తూ వివిధ విషయాలలో పట్టు సాధించి సమాజంలో అత్యుత్తమంగా స్థిరపడాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కృషిచేసి మంచి పేరు తీసుకురావాలన్నారు. అల్ఫోర్స్ విద్యా సంస్థ గత 35 సంవత్సరాలుగా విద్యారంగ అభివృద్ధికై ఎనలేని కృషి చేస్తున్నదని విద్యార్థులకు అన్ని రకాలుగా వసతులను కల్పించి విజేతలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రతి విద్యార్థి సమాజంలో పై చేయి సాధించేందుకు కృషి చేయాలని చెప్పారు. వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీ పరీక్షలలో , ప్రతిభాపాటవ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నాటికలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.





# మండల సమాఖ్య నూతన

## అధ్యక్షురాలిగా గందే రజిత

చిగురుమామిడి, ప్రభాత వార్త:

ఉదయలక్ష్మి ్మ మండల సమాఖ్య చిగురుమామిడి మండలంలో నూతన పాలకవర్గం ఎన్నికలు బుధవారం రోజున జరిగినట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. ఇందులో 36 గ్రామైఖ్య సంఘాల నుండి 12 మంది పాలక వర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగినది. ఈ ఎన్నికల్లో అధ్యక్షురాలుగా సుందరగిరి గ్రామానికి చెందిన గందె రజిత, కార్యదర్శిగా కోనేటి స్వప్న చిగురుమామిడి గ్రామం, కోశాధికారిగా గొల్లపల్లి అరుణ చిగురుమామిడి గ్రామం నుండి ఎన్నిక చేయడం జరిగినది. నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు రజిత మాట్లాడుతూ కమిటీ సభ్యులు, పాలక వర్గం తో కలిసి కట్టుగా మండల సమాఖ్యను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గత పాలకవర్గం సభ్యులు గందె జ్యోతి, ఏపిఎం సంపత్, సీసీలు సత్యనారాయణ, సంపత్, వెంకటేశ్వర్లు, వెంకటమల్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ఫోర్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో

## సిగ్నేచర్ డే

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పి.జి. కళాశాల డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులు"సిగ్నేచర్ డే " ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కెక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మార్గనిర్దేశ్యం చేస్తూ సంతకం వ్యక్తి వ్యక్తిత్వం వలే భిన్నమైనది అని అన్నారు. సంతకం వ్యక్తి యొక్క అపురూపమైన తత్వాన్ని తెలియచేస్తుందని తెలిపారు. ప్రతి ఒకరు తమ విద్యార్థిదశలో నిర్మించుకున్న చక్కని వ్యక్తిత్వాన్ని ముందు తరాలకు ఆదర్శవంతం చేసేలాగా, వారి సంతకాన్ని కూడా ఇతరులకు ఆటోగ్రాఫ్ గా మారేలా కృషి చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి అహర్నిషలు కృషి చేస్తూ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి దుస్తులపై ఒకరికొకరు సంతకాలు చేసుకొన్నారు. అనంతరం అద్యాపకుల సంతకాలను అపురూపంగా సేకరించారు.



# కరీంనగర్ వార్త

# కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలను

## బహుజన ప్రజలు బహిష్కరించాలి

చిగురుమామిడి, ప్రభాత వార్త:

మహనీయుల పోరాటానికి ప్రతిక జై భీమ్, జై భారత రాజ్యాంగం అనే నినాదాల్ని పలికే నైతిక అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని కరీంనగర్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు తాళ్ల నరేష్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో పత్రికా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. గత కొద్ది రోజులుగా అధికార కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాబు, జై భీమ్, జై రాజ్యాగం అనే నినాదాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో గ్రామాల్లో చేస్తున్న పాదయాత్రలను ప్రజలు బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ జై బాబు,జై భీమ్ నినాదాలు పూర్తిగా సిద్ధాంతపరమైన విరుద్ధమైన అంశాలని అన్నారు. మహాత్మా గాంధీ 1932లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో బీసీ ఎస్సీ, ఎస్టీలకు, మహిళకు రావలసిన రాజకీయ విద్య ఉద్యోగ ఓటు హక్కులను పొందకుండా అడ్డుపడ్డారని అన్నారు. అలాంటప్పుడు బీసీ ఎస్సీ ఎస్టీ మహిళా సమాజం ఏ విధంగా జై బాపు అనే నినాదం పలకాలో చెప్పాలని ప్రశ్నించారు?గాంధీ సిద్ధాంతం అంటే పూర్తిగా అగ్రకులాలకు సంబంధించింది అని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాటానికి అడుగడుగున అడ్డుపడ్డ కాంగ్రెస్ పార్టీ కి జై భీమ్ అనే నినాదాన్ని పలికే నైతిక అర్హత కోల్పోయిందని అన్నారు. 1947 జరిగిన రాజ్యాంగ పరిషత్ ఎన్నికల్లో గెలవకుండా కుట్ర చేసి అంబేద్కర్ ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని దుయ్యబట్టారు. అయినప్పటికీ అంబేద్కర్ ఆయన పోరాటంతో రాజ్యాంగం రచించి అనేక హక్కులు కల్పించాడని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని రక్షి స్తామని చెప్తూ కులగణన సిద్ధాంతాన్ని అమలు చేస్తామని చెప్పి, అగ్రకులాలకే రాజకీయ విద్య ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు దానికి ప్రత్యక్ష సాక్షమని అన్నారు. ఇది కులగణన సిద్ధాంతాన్ని పాటించినట్లు ఎట్లా అవుతుందని ప్రశ్నించారు. బీసీవాదం, దళిత, ఆదివాసి గిరిజన వాదాల పట్ల వస్తున్న ఉద్యమాలను అనిచివేయడం కోసమే కుట్రపూరితంగా పాదయాత్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోని వచ్చిన కాంగ్రెస్ పార్టీ మొదటగా ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయాలని ప్రశ్నించారు. ధర్మ సమాజ్ పార్టీ పక్షాన అంబేద్కర్ ఫూలే కాన్షిరాం సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వారు అన్నారు.

# సైబర్ నేరాల పై గురుకుల విద్యార్థులకు

## అవగాహన

మానకొండూర్. ప్రభాతవార్త:

దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మానకొండూరు సీఐ లక్ష్మీ ్మనారాయణ ఆదేశాల మేరకు ప్రొబీషన్ ఎస్.ఐ .ఎం క్రాంతి కుమార్ బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఓటీపీ నెంబర్లను ఇతరులకు షేర్ చేయవద్దు అన్నారు. తల్లిదండ్రులకు , మీ ప్రాంతంలో ఉన్న ప్రజలకు దీనిపై విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. బ్యాంక్ అధికారులమని మీ ఆధార్ డీటెయిల్స్ చెప్పమని ఎవరు అడిగిన చెప్ప వద్దన్నారు. మీకు లాటరీ తగిలిందని మీ బ్యాంక్ అకౌంట్ వివరాలు చెప్పాలని ఎవరు అడిగిన తెలుపవద్దని సూచించారు. నైన్త్ ,ఇంటర్ విద్యార్థులు ఆన్లైన్ గేమ్ లు, బెట్టింగ్ గేములు ఆడ వద్దని సూచించారు. ఏపీకే లింకులు ఎవరు ఓపెన్ చేయద్దని అన్నారు. ఏదైనా అనుమానం వస్తే 1930 కు కాల్ చేయాలని తెలిపారు. సైబర్ నేరాలపై ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ వారియర్ హరీష్, మానకొండూరు దేవంపల్లి గురుకుల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ కొమరయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు శివప్రసాద్, ప్రవీణ్ , విద్యార్థులు పాల్గొన్నారు



# గాంధీజీ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షిస్తాం.. ఒడితల ప్రణవ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగాన్ని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు కూనిచేస్తే వస్తున్నదని, మహాత్మగాంధీ చూపిన బాటలో పయాణిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని వాడవాడలా, గ్రామాగ్రామాన రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలను కొనసాగిస్తామని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. బుదవారం జమ్మికుంట పట్టణంలోని కేశవపూర్ 15వ వార్డులో ఏఐసిసి, పిసిసి అధిష్టానాలు ఇచ్చిన పిలుపుమేరకు జై బాపు, జై భీం, జై సంవిదాన్ రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన ప్రణవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా బిజెపి నాయకులు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపర్చారని, తక్షణమే క్షమాపణలు చెప్పి, మంత్రి పదవి నుండి సంబంధిత నేతలను భర్తరఫ్ చేయాలని ప్రణవ్ డిమాండ్ చేసారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పంచవర్ష ప్రణాళికల ద్వారా సువిశాలమైన భారతదేశాన్ని అన్ని జాతులు, అన్ని మతాలు సబ్బండ వర్గాలు సముచిత స్థానాలు కల్పించి, దేశాన్ని అన్ని విదాల అభివృద్ది చేసి, ప్రపంచ దేశాల నిలిపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ప్రణవ్ గుర్తు చేసారు. ఈ పాదయాత్రలో వాడలు, గ్రామాలు తిరుగుతూ బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక, ప్రజావ్యతిరేక నిర్ణయాలను, ప్రభుత్వ అచేతనమైన పాలనలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండకడతామని ప్రణవ్ బాబు నాయకులందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. భారత దేశ సమగ్రతకు ప్రతి



కార్యకర్త ఐక్యంగా ఉండి కాపాడుకుంటామని ఆయన అన్నారు. ప్రజలంతా బిజెపి కేంద్ర ప్రభుత్వం విదానాలను ఎండకట్టాలని కాంగ్రెస్ నేత ప్రణవ్ విజ్ఞప్తి చేసారు.

# సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా రంజిత్ కుమార్ గౌడ్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని కోరపెల్లి గ్రామానికి చెందిన గండి రంజిత్ కుమార్ గౌడ్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర



ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తాడిచెట్టు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ప్రణవ్ బాబుకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ దేశిని కోటి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దీక్షిత్ గౌడ్ పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రణవ్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

దేశంలో ఏ ప్రభుత్వం చేయనట్టుగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందజేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల, మడిపల్లి గ్రామాల్లో ఉచిత సన్న బియ్యం కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ప్రభుత్వం పై ఏటా 2300 కోట్ల పై చిలుకు భారం పడుతున్న, పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఒక్కొక్కటిగా పనులు చేస్తూ వస్తున్నామని, రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ పాపన్న వర్ధంతి వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలో బుధవారం జమ్మికుంట మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడతల ప్రణవ్ బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆనాడే గెరిల్లా సైన్యాన్ని తయారుచేసి మొగులు చక్రవర్తులతో పోరాడి విజయం సాధించారని, హైదరాబాద్ గోల్కొండ కోటను కైవసం చేసుకొని కొన్ని సంవత్సరాలు పరిపాలన అందించారని తెలిపారు. గొప్ప నాయకత్వ లక్షణాలున్న సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనాల కోసం ఈనాడు మన మంత్రి పొన్నం ప్రభాకర్ సర్దార్ సర్వాయి పాపన్న స్వగ్రామమైన సర్వాయిపేటలో కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొనగంటి మల్లయ్య, ఎర్రం సతీష్ రెడ్డి, సుంకరి రమేష్, గూడెపు సారంగపాణి, సాయిని రవి, బొంగోని వీరన్న, శ్రీపతి నరేష్, పొనగంటి సారంగం, పొనగంటి రాము, ఎలగందుల శ్రీహరి, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, పంజాల అజయ్, గడ్డం దీక్షిత్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సునీల్, సూర్య, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు ఆరెల్లి మల్లా గౌడ్, రామ్మూర్తి గౌడ్, నాగపురి సాయిలు, నాగపురి ప్రభాకర్, ముక్కేర విజయ్, శ్రీపతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిలుక వాగు కబ్జాలపై తహశీల్దార్ కు వినతి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణ శివారులోని చిలుక వాగు భూమిని పలువురు కబ్జా చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ బుధవారం హుజురాబాద్ తహశీల్దార్ కే. కనుకయ్యకు ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. చిలుక వాగు కబ్జాలను అరికట్టాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య, ప్రజాసంఘాల నాయకులు తులసి లక్ష్మణమూర్తి, పసుల స్వామి లు పాల్గొన్నారు.



# హుజూరాబాద వార్త



# వేగవంతంగా సన్నబియ్యం పంపిణీ

## కేంద్రాలను ప్రారంభించిన ప్రణవ్..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో మరెక్కడ లేని విధంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలందరికి దొడ్డుబియ్యాన్ని పక్కనపెట్టి, ప్రజలు మూడు పూటల భోజనం చేయాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజల కోసం



ఉగాది పర్వదినాన ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో గ్రామాగ్రామాన శరవేగంగా పంపిణీ చేస్తున్నట్లు ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపూరంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా, మండలంలోని మడిపల్లి, వావిలాల, హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామాలలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మడిపల్లిలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉందని, ఉచిత సన్నబియ్యం పథకం ద్వారా ప్రభుత్వంపై యేట 23వందల కోట్ల పైచిలుకు భారం పడుతుందని, అయినప్పటికి ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశానికి కట్టుబడి ఉందని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, పొనగంటి మల్లయ్య, గూడెపు సారంగాపాణి, మొలుగూరి సదయ్య, బొంగోని వీరన్న, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, సుంకరి రమేష్, సాయిని రవి, పాతకాల అనిల్, అంబాల రాజు, ఎర్రం సతీష్ రెడ్డి, రావికంటి రాజులతో పాటు మహిళలు వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాలకు మున్సిపల్ నిధులతో ఉత్సవాలను ఏర్పాటు చేయండి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఈనెల 6వ తేదీ ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలో జరిగే శ్రీరామ నవమి ఉత్సవాలకు మున్సిపాలిటి ఆధ్వర్యంలో నిధులు మంజూరు చేస్తూ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్యకు టిఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు వినతి పత్రం అందజేశారు. ప్రతి ఏడాది మాదిరిగానే శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, తోట రాజేంద్రప్రసాద్, అపరాధ ముత్యం రాజు, నాయకులు గందె శ్రీనివాస్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతుల ద్వారానే పోలీసులకు గుర్తింపు.. ఉత్సాహం

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**51 మంది కానిస్టేబుల్స్‌కు హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 51మంది కానిస్టేబుల్స్‌కు హెడ్ కానిస్టేబుల్స్‌గా పదోన్నతి పొందిన అధికారులకు బుధవారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సిపి కార్యాలయంలో అభినందించి, వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితోపాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటామని, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి!! ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఓ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్, సూపరిండెంట్‌లు సందీప్, మనోజ్ కుమార్, సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష -మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఈశ్వర ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌కు వచ్చే కష్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈశ్వర ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద వివిధ యూనిట్ల స్థాపనకు సహకారం అందిస్తుందని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్లో క్యాంటిన్ నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించామని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లో క్యాంటీన్‌కి వచ్చే ప్రభుత్వ అధికారులు సిబ్బంది, ఇతర కష్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. క్యాంటిన్ నిర్వహణలో రుచికరమైన భోజనం అందించడంతో పాటు క్వాలిటీ మైన్టెన్ చేయడం, పరిస రాలలో శుభ్రంగా ఉంచడం చాలా కీలకమని కలెక్టర్



తెలిపారు. మహిళలు వ్యాపార దృక్పథంతో క్యాంటీన్ నడుపుతూ మంచి లాభాల సంపాదించాలని, అదే సమయంలో నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ఎఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను సన్మానించిన సింగరేణి మాదిగ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను హైదరాబాద్‌లో సింగరేణి మాదిగ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నెంబర్ 365/22) కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో సొప్పదండి దుర్గ ప్రసాద్ నేతృత్వంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదం పొందడం పట్ల మందకృష్ణ మాదిగకు ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సింగరేణిలో ఎస్సీ వర్గీకరణ ఫలాలను క్రింది స్థాయి ఉద్యోగుల నుండి ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు అందే విధంగా చూడాలన్నారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలను రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం అభీష్టం మేరకు అమలయ్యే విధంగా అసోసియేషన్ పరంగా పర్యవేక్షి ంచాలని అసోసియేషన్ నాయకులకు ఆదేశాలు జారీ చేశారని సొప్పదండి దుర్గ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారులు కురి రాజేశ్వరరావు, అధ్యక్షులు సింగరేణి అధికారులు బొంకూరి మోహన్, శ్రావణ్ కుమార్, కేంద్ర కమిటీ నాయకులు అడకారపు చంద్రమోళి, కొత్తగూడెం నాయకులు ఎంఎం.కృష్ణ తదితరులున్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాత వార్త:



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ ఐసిడిఎస్ ఔట్ రిచ్ వర్కర్ శ్యామల అన్నారు బుధవారం మండల కేంద్రంలోని కేజియన్ గార్డెన్ లో అంగన్వాడి సెక్టార్ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడుతూ. లేబర్ కార్డు, సుకన్య సమృద్ధి యోజన, సురక్ష భీమా యోజన, ఆటల్ పెన్షన్ యోజన, జీవన జ్యోతి యోజన, మహిళ చట్టాలపై హక్కుల గురుంచి వివరిస్తూ, మహిళ సాధికారత దిశగా ప్రతి ఒక్కరూ పయనించాలని సూచించారు. అత్యవసర సమయంలో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ల గురుంచి తెలియజేశారు. ఋతు క్రమం మరియు పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ సావిత్రి, టీచర్లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో మార్చి 21 నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ 2తో ప్రశాంతంగా ముగిసినట్లు చీఫ్ సూపర్డెంట్ రమేష్ తెలిపారు సుల్తాన్పూర్ జెడ్ పి హెచ్ ఎస్ ధూళికట్ట జడ్పిహెచ్‌ఎస్ ఎలిగేడు జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలోని 69 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు

# పెద్దపల్లి వార్త



## ఘనంగా శ్రీ కామాక్షి దేవి ఏకామ్రేశ్వర స్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



జనగామలో శ్రీ కామాక్షి దేవి ఏకామ్రేశ్వర స్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రామగుండం ఎమ్మెల్యే రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ హాజరయ్యారు. ముందుగా అమ్మవారి కల్యాణ మహోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. అనంతరం కల్యాణ మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కావాల్సిన అన్ని వసతులను అందుబాటులోకి తెచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వేడుకలు భక్తులందరికీ ఒక పవిత్రమైన వేడుకగా నిలుస్తుందని, ఈ మహోత్సవంలో పాల్గొనడం తమకు ఎంతో ఆనందదాయకమని తెలిపారు. కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు, నిర్వాహకులు చేపట్టిన చర్యలను ప్రశంసించారు. కాగా, అమ్మవారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మారుమోగింది. ఈ వేడుకలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## కమిషనరేట్‌లో నిషేధాజ్ఞల కొనసాగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, అదేవిధంగా చిన్నపిల్లలు, వఅద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను 01.04.2025 నుంచి 01.05.2025 వరకు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం కూడా ఉందని తెలిపారు. బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు...రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ) నుంచి (ఎఫ్) మరియు 22 (2) (ఎ) అండ్ (బి), అండ్ 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది ఏప్రిల్ 01, 2025 ఉదయం 6 గంటల నుంచి మే 01, 2025 ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని సిపి ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని, బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సిపి సూచించారు.

# పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకం దేశానికే ఆదర్శం

....చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, ప్రభాతవార్త

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం దేశానికే ఆదర్శమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, బుధవారం ఆయన మల్యాల మండలం నూకపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ,ప్రధాని స్వరాష్ట్రం లో కూడా సన్నబియ్యం అమలు లో లేదని, గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కూడా పేదలకు సన్న బియ్యం ఇవ్వలేదని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో బృహత్తరమైన ఈ పథకం అమలు



చేయడం పేదల గుండెల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు, త్వరలోనే అర్హులందరికీ రేషన్ కార్డుల ను అందజే యడం జరుగుతుందన్నారు, అనంతరం మధుట్లలో మంచినీటి బోర్ ను ప్రారంభించగా నూకపల్లిలో వాహన దారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు, కార్యక్రమంలో జగిత్యాల అడిషనల్ కలెక్టర్ లతా, ఆర్డిఓ మధుసూదన్, తహసిల్దార్ మునీందర్, ఎంపీడీవో స్వాతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనంద రెడ్డి , దారంఆది రెడ్డి , బత్తిని మల్లేశ్వరి,శ్రీనివాస్ గౌడ్, సతీష్ రెడ్డి, శనిగరపు తిరుపతి నాగులపేట సంజీవ్, నక్క అనిల్, మిర్తి శీను, మోహన్, మేక లక్ష్మణ్, జలంధర్, బాబు తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

# పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులు ఇవ్వాలి

చొప్పదండి ప్రభాతవార్త,

రేషన్ షాపుల ద్వారా పేదలకు అందచేస్తున్న బియ్యం పై భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతి కిలోకు. 40 రూపాయలు సబ్సిడీ ఇస్తుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి వివరించారు. బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులుచొప్పదండి మండలంలోని రాగంపేట, ఆర్నకొండ, కొలిమికుంట, భూపాలపట్నం తదితర గ్రామాల్లోని ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ షాపులను సందర్శించి వినియోగదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాగంపేట లో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆహార భద్రత కల్పించడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నదని ప్రతి కిలో బియ్యం పై కేంద్ర బిజెపి ప్రభుత్వం 40 రూపాయల సబ్సిడీని భరిస్తున్నదని దీంతో తెలంగాణలో ప్రతి ఏటా రేషన్ బియ్యం పై పదివేల రూపాయల కోట్ల రూపాయల సబ్సిడీని



కేంద్రం భరిస్తున్నదని బీయ్యంలో 75!! సబ్సిడీ ఇస్తున్న ప్రధాన మంత్రి ఫోటో లేకుండా పావలా మాత్రమే ఇస్తున్న ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు వేసుకోవడం విడ్డూరమన్నారు.బియ్యం సరఫరాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎవరి వాటా ఎంతెంతనో రేషన్ షాపులో రేషన్ బియ్యం తో పాటు వినియోగదారులకు ఇస్తున్న రశీదులో స్పష్టంగా పేర్కొన్నారని రాష్ట్ర ప్రభుత్వం కేవలం 8 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నదని ప్రజలు తమ ప్రభుత్వ రేషన్ షాపు రశీదులను పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వక పోవటం దారుణమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేషన్ కార్డుల కోసం ఆందోళనలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా రేషన్ కార్డుల ఉసెత్తడం లేదన్నారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు, గొల్ల గట్టయ్య, మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, మాజీ సర్పంచ్ ఏలేటి తిరుపతిరెడ్డి, సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య ,బైరాగోని కిట్టుగౌడ్ సింగసాని మేకల కనకయ్య, మధుసూదన్ రెడ్డి ,జక్కుల అంజయ్య , గుండె వెంకటేష్, ఐలయ్య ,వెంకటరమణ , ఉరడి విటల్ ,కైరి రామకృష్ణ , పులి రాజయ్య, అనిల్, గసిగంటి రవి, ముంజాల అశోక్, దుర్మట్ల గంగరాజు, మునిందర్, ఎలిగేటి రాము, అయితరవేని సంపత్, గుజ్జటి కనకయ్య, భువనగిరి పోచమల్లు, వెంకటి, సందేనవేని కొమురయ్య, దాడి సురేష్, మడిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,

పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు చొప్పదండి గౌడ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల గంగయ్య గౌడ్ ఆద్వర్యం లో నిర్వహించారు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో చెపురి సత్యనారాయణ గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్,బోడిగే నంది గౌడ్, భైరగోని కిట్టు గౌడ్, పెరుమండ్ల రవీందర్ గౌడ్, బురుగు కుమారస్వామి గౌడ్, గౌడ యువజన సంఘం అధ్యక్షులు బొడిగె గంగరాజు గౌడ్,పెరుమాండ్ల వెంకటరాములు గౌడ్, బొడిగె తిరుపతి గౌడ్, బోడిగె రమేష్ గౌడ్,జగిరి మల్లేష్ గౌడ్, చేపూరి శ్రీను గౌడ్, చేపురి నారాయణ గౌడ్ బొడిగె రవి గౌడ్,గౌడ యువజన



నాయకులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, గుర్రం సాయి కృష్ణ గౌడ్, బత్తిని ప్రశాంత్ గౌడ్, జాగిరి సాగర్ గౌడ్, కోటగిరి ప్రశాంత్ గౌడ్,పాడల సతీష్ గౌడ్, బట్టు నరేష్ గౌడ్, బొడిగె యుగంధర్ గౌడ్, అజయ్ గౌడ్, జాగిరి సాయి గణేష్ గౌడ్ పాల్గొన్నారు

# రాజ్యాంగంపై దాడి చేస్తున్న బిజెపి శ్రేణులు

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త,** రాజ్యాంగంపై బిజెపి శ్రేణులు దాడి చేస్తూ రాజ్యాంగాన్ని కించపరుస్తున్నారంటూ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆరోపించారు ఈ మేరకుమండలంలోని ఆర్నకొండ గ్రామంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్ షా తో సహా బిజెపి నాయకులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నట్లుగా ఉందన్నారు. నిరంకుశ పాలన వైఖరికి నిరసనగా అలాగే మహాత్మగాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో పాటు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావచ్చిన నేపథ్యంలో ఈ పాదయాత్ర ద్వారా దేశ ప్రజలను జాగృతం చేసి వారిని చైతన్యవంతం చేయడానికి పాదయాత్ర చేపట్టామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు విజలపురం చందు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఆర్నకొండ గ్రామ శాఖ అధ్యక్షులు గడమల్ల గంగారం మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దలు తిరుపతి గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పురం రాజేశం పలువురు కాంగ్రెస్ నాయకులునాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త



# సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే ,జిల్లా కలెక్టర్

రామడుగు ప్రభాతవార్త,



తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేషన్ షాపులలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని వెదిర గ్రామంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గారితో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యం ఎక్కువ శాతం లబ్ధిదారుల నుండి పక్కదారి పడుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిరుపేదల కడుపు నింపాలనే మంచి ఉద్దేశ్యంతో దేశంలోనే మొట్ట మొదటసారి తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేసే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇలాంటి పథకాలను ఎన్నో అమలు చేస్తున్నా మన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రబుల్ దేశాయి, మార్కెట్ కమిటీచైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ప్యాక్స్ చైర్మన్ మురళీకృష్ణ రెడ్డి ఏఎంసి వైస్ ఛైర్మన్ సత్యం తహసీల్దార్ ఎంపీడీవో మాజీ ఎంపీపీమండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల లో తైబజార్, షాపింగ్ కాంప్లెక్స్ , వాటర్ ప్లాంట్ నిర్వహణకు వేలం పాటలు

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మేజర్ గ్రామపంచాయతీ లో 202425 సంవత్సర వేలం కాల పరిమితి ముగిసినందున, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు 202526 సంవత్సరానికి గాను తైబజార్, గ్రామపంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్, వాటర్ ప్లాంట్స్ రోజువారి మార్కెట్ నిర్వహణకు గాను ఈ నెల 4న ఉదయం 10:30 గంటలకి వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ ఈవో సంఘం శ్రీకాంత్ తెలిపారు, వేలం పాటలలో పాల్గొని వారు గ్రామపంచాయతీ లో ఎటువంటి బకాయిలు ఉండరాదని, వేలం పాటలో పాల్గొన దలచినవారు రూ,10 వేల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన వివరించారు,

# పేదలకు రేషన్ షాపుల ద్వారా సమృద్ధిగా సన్న బియ్యం

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

కొనరావుపేట, ప్రభాతవార్త.



పేదలకు రేషన్ షాపుల దా ్వరా సమృద్ధిగా

సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న ఈ సన్న బియ్యం పథకాన్ని రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. కొనరావుపేట మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్న బియ్యం అంటే కేవలం ధనికులు మాత్రమే తింటారనే అపోహ ఉండేదని, రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు కూడా సన్న బియ్యాన్ని అందించేందుకు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందని తెలిపారు. గతంలో ఇచ్చిన బియ్యాన్ని కొందరు వినియోగదారులు దళారులకు అమ్ముకున్నారని, కానీ ఇప్పుడు ఇస్తున్న సన్న బియ్యాన్ని అమ్ముకోకుండా సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వసంత లక్ష్మి, తహశీల్దార్ వరలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు నాయిని ప్రభాకర్ రెడ్డి, లింబయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, నాయకులు బొర్ర రవీందర్, గోపాల్, గొట్టె రుక్మిణి, శంకర్ తదితరులున్నారు.

# క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి

**- మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు మంతెన సంతోష్ - వెంకట్రావుపేట గ్రామంలో విసిసి క్రికెట్ టోర్నమెంట్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

క్రీడల్లో గెలుపోటములు సహజమని, గెలుపు స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని, క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు మంతెన సంతోష్ అన్నారు. కొనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో విసిసి క్రికెట్ టోర్నమెంట్ బుధవారం జరిగటింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యం, మానసికోల్లాసానికి దోహద పడుతాయని, దైనందిన జీవనంలో ప్రతీ ఒక్కరికి క్రీడలు అవసరమని అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో నడిచేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహద పడుతాయని అన్నారు. క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న ఆర్గనైజర్స్ కదిరే పరశురామ్, మ్యాకల నరేష్, ఈమానియల్, పల్లి శ్రీనివాస్‌లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా



అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి మండల అధ్యక్షులు కుమ్మరి దేవదాస్, కాంగ్రెస్ నాయకులు పల్లె రవీందర్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఐఎంఎ ఆధ్వర్యంలో మహిళ డాక్టర్లను క్రికెట్ పోటీలు

**- విజేతగా వేములవాడ జట్టు**

**- బహుమతులు అందజేసిన ప్రతాప రామకృష్ణ**

వేములవాడ, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా డాక్టర్లకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. బాక్స్ క్రికెట్ మైదానంలో బుధవారం జరిగిన ఫైనల్‌లో సిరిసిల్ల, వేములవాడ జట్లు తలపడ్డాయి. హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో వేములవాడ జట్టు ఫైనల్‌లో విజయం సాధించింది. ఫైనల్‌లో విజయం సాధించిన మహిళా క్రికెట్ జట్టుకు భాజాపా మాజీ జిల్లా అధ్యక్షులు, సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఎంతో బిజీ జీవితాన్ని గడుపుతున్న వైద్యులకు క్రికెట్ ఆటల పోటీలు మానసికంగా ఎంతో ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. క్రికెట్ పోటీలను నిర్వహించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, జిల్లాలోని మహిళా వైద్యులు పాల్గొన్నారు.

## అడ్మిషన్ల దరఖాస్తుల ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 9 పాఠశాలలు, ఒక మహిళా జూనియర్ కాలేజీ, ఒక మహిళా డిగ్రీ కాలేజీ, పీజీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో అడ్మిషన్ల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్జీ 1 అధికార ప్రతినిధి డి.కిరణ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంవత్సరం పదవ తరగతి పూర్తి చేసిన సింగరేణి ఉద్యోగుల పిల్లలకు పాలిటెక్నిక్ నస్పూర్ కాలేజీలో 50శాతం సీట్లు కేటాయించబడ్డాయని తెలలిపారు. ఇందులో ఇతరులకు కుడా మెరిట్ ప్రతిపాదికన సీట్లు కేటాయించబడుతాయని తెలిపారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు 9490882498,9849772512 ద్వారా సంప్రదించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## జాప్యం లేకుండా సర్టిఫికేట్లు జారీ చేయాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

అవసరాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు, నిరు ద్యోగులు, యువకులకు ఎలాంటి జాప్యం లేకుండా సర్టిఫికేట్లు జారీ చేయాలని అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. కొన రావుపేట తహశీల్దార్ కార్యాల యాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకానికి అనేక మంది నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకుంటున్నారని, వారంతా ఈ నెల 14 వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని, దరఖాస్తులకు అవసరమైన ఆదాయం, కుల ధృవీకరణ పత్రాల కోసం కార్యాలయానికి వస్తున్నారని అన్నారు. వారితోపాటు ఉన్నత విద్య కోసం విద్యార్థులు కూడా వస్తారని, వీరికి ఎలాంటి ఆలస్యం లేకుండా సర్టిఫికేట్లు జారీ చేయాలని సూచించారు. ఆయన వెంట తహశీల్దార్ వరలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ రాజశేఖర్ తదితరులున్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి**

రుద్రంగి ప్రభాతవార్త:



రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని, సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని రుద్రంగి మండలంలోని దేగావత్ తండా, బడి తండా గ్రామంలోని రేషన్ దుకాణంలో బుధవారం ఆయన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష ్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూము జలపతి, నాయకులు ఎర్రం గంగనర్సయ్య, మోహన్, వంశీ, గురుదాస్, గంగాధర్, అమర్సింగ్గ్, రవీందర్, బంకట్ లాల్, రాజు, తిరుపతి, మాజీ సర్పంచ్, దెగవత్ తిరుపతి, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## రాజన్నను దర్శించుకున్న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అధికారుల బృందం

వేములవాడ, ప్రభాతవార్త.




వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అధికారుల బృందం బుధవారం దర్శించుకుంది. రాష్ట్రంలోని గ్రామీణ స్వచ్ఛ భారత్ మిషన్‌ను పరిశీలించేందుకు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అధికారుల బృందం రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చింది. ఈ సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయాన్ని అధికారుల బృందం దర్శించుకుంది. ముందుగా ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోడె మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చంద్రగిరి శరత్ కుమార్ అధికారుల బృందంకు వేదోక్త ఆశీర్వచనం ఇచ్చారు. వీరి వెంట ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య, ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఇతర అధికారులు ఉన్నారు.

## అనుమతులు, ప్రమాణాలు పాటించని ఆసుపత్రులను మూసివేయించాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.

అనుమతులు, ప్రమాణాలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకొని, మూసివేయించాలని టిపిసిసి లీగల్ డిపార్ట్‌మెంట్ కన్వీనర్ బుర్ర రవి తేజ గౌడ్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు బుధవారం ఆయన ఫిర్యాదు చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, అర్హత లేకుండా, అరకొర సిబ్బంది, సదుపాయాలతో పరిమితికి మించిన పడకలు ఏర్పాటు చేసి, నాసిరకం వైద్యం చేస్తున్న ఆసుపత్రులపై తనిఖీలు జరిపించి, తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని, ఇటీవల ఒకరు ఉదయం అనారోగ్యంతో బాధ పడుతూ ఆసుపత్రికి వస్తే చేయాల్సిన ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించకపోవడం వల్ల సాయంత్రం గుండె జబ్బుతో మరణించారని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**చందుర్తిలో పంచాయతీ కార్మికుల నిరసన**



చందుర్తి ఏప్రిల్ 2 ప్రభాత వా గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరి ష్కరించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల పరిషత్ కార్యాలయం ఎదుట బుధవారం పంచాయతీ కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ట్రెజరీలలో నిలిచిన 2024 జూలై డిసెంబర్ వరకు 6 నెలల బకాయి వేతనాలు విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిట్లుగా గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి నుండి వేతనాలను చెల్లించి, జీఓ నెం.51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలన్నారు. సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. 2వ పి.ఆర్.సి ని వర్తింప జేసి ప్రస్తుతం ఇస్తున్న వేతనాలను రూ.18,000/లకు పెంచలన్నారు. రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ, ఏప్రిల్ 19 తరువాత సమస్యల పరిష్కారానికై ఏ రోజు నుండైన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెకు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు నరేష్, లచయ్య, లక్ష్మి ్మ పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై ఇష్టానుసారంగా ఇసుక లారీల నిలుపుదల

**- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, వాహనదారులు**
**- చోద్యం చూస్తున్న అధికారులు**

ముత్తారం, ప్రభాతవార్త.





ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి సమీపంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడిచర్ల వద్ద ఏర్పాటు చేసిన బ్లాక్ 1, 2 ఇసుక క్వారీల నుంచి ఇసుకను తరలించే లారీలను ఇష్టానుసారంగా ప్రధాన రహదారిపై నిలుపుతున్నారు. మండలంలోని సీతంపల్లి, రంగయ్యపల్లి మధ్య గల ప్రధాన రహదారిపై ఇసుక లారీలు నిలపడం వల్ల వాహనదారులు, ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక లారీల నిలుపుదలతో మంథని నుంచి మల్హర్ మండలానికి వెళ్లే ప్రయాణికులు గంటల తరబడి రోడ్డుపైనే ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారిపై ఇసుక లారీలను నిలుపడం వల్ల ఎదురుగా వచ్చే ఆర్టీసీ బస్సులు, కార్లు వెళ్ల లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించు కోవడం లేదని మండిపడుతున్నారు. ఇది ఇలా ఉండగా, ఖమ్మంపల్లి నుంచి సీతంపేట వరకు నిత్యం వందలాది లారీలు వెళ్తుండటంతో ఆయా గ్రామాల ప్రజలు దుమ్ము, దూళితో అవస్థలు పడుతున్నారు. రోడ్డుపై ట్యాంకర్లతో నిర్వహకులు నీళ్ల పోయించాల్సి ఉండగా పట్టించుకోక పోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మంథని వార్త



## బిఆర్ఎస్ నాయకునికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బియ్యాని రాజు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొంది ప్రస్తుతం ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని



అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, బిఆర్ఎస్ నాయకులు సదానందం తదితరులున్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-ఎస్సారెస్పీ కాల్వలను తనిఖీ చేసి కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఎలాంటి అవాంతరాలు లేకుండా చివరి ఆయకట్టు వరకు సాగు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కమాన్ పూర్, పెద్దపల్లి ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలం రంగాపూర్ 43.5 కిమీ వద్ద ఎస్సారెస్పీ డీ 83 కాలువ ను , కమాన్ పూర్ మండలం గుండారం వద్ద ఆర్ఎస్‌బీ కెనాల్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎస్సారెస్పీ నుంచి విడుదలయ్యే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన సాగునీటి సరఫరా లో ఎలాంటి అవాంతరాలు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. చివరి విడత నీటి విడుదల జరుగుతున్నందున ఎక్కడ పోలాలు ఎండిపోకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. కాల్వలో సిల్ట్ తొలగింపు, చిన్న చిన్న మరమ్మత్తులకు ప్రతిపాదనలు అందిస్తే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎస్ఈ సత్య రాజ్ చంద్ర, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కే.శ్రీనివాస్, ఈఈ మంథని బల రామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించింది సోనియా గాంధీ

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించింది గత యుపిఏ చైర్మన్ సోనియా గాంధీ అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో బుధవారం మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించి, ఆర్థిక భరోసా కల్పించాలనే సంకల్పంతో యూపీఏ హయాంలో ఛైర్పర్సన్ సోనియా గాంధీ నేతృత్వంలో ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రవేశపెట్టారు. అన్నారువ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించడం ప్రభుత్వ బాధ్యత గా భావించి..యూపీఏ పాలనలో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకు వచ్చారు. అన్నారుఎటువంటి ఆంక్షలు లేకుండా పని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఉపాధి హామీ చట్టంఉపాధి పని దినాలు 100 రోజుల నుండి 150 పని దినాలకు పెంచాలని, రోజు వారి కూలీ రేటు 400 లకు పెంచాలని సోనియా గాంధీ కోరారు. ఉన్నారుజాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిరుపేదలకు వరంగా మారిందని పేర్కొన్నారుకుల, మతాలకు అతీతంగా పని అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడమేగాకుండా, యూపీఏ పాలనలో ప్రాధాన్యత పథకంగా పరిగణించి, నిధులు కేటాయించారు. అన్నారుపంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో ఉపాధి కూలీలకు రోజు వారు కూలీ రూ.400 చెల్లిస్తుండగా, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రూ.300 చెల్లిస్తున్నారు. అన్నారుఉపాధి హామీ కూలీలకు చెల్లిస్తున్న రోజు వారి కూలీ రేటు రూ.300లనుఈ ఏడాది నుండి మరో రూ.7లు పెంచి, రూ.307 చెల్లిస్తున్నప్పటికీ కూలీలకు గిట్టుబాటు కావడం లేదు. పేర్కొన్నారుగతంలో ఉపాధి హామీ కూలీలకు వేసవి భత్యం మార్చి లో 25 శాతం, ఏప్రిల్, మే మాసాల్లో 30 శాతం చెల్లించారు. అన్నారుఉపాధి హామీ కూలీలకు రోజువారీ కూలీ రేటు రూ. 400 లకు పెంచడంతో పాటు ఎండ తీవ్రత దృష్ట్యా వేసవి భత్యం ఏప్రిల్, మే మాసాలకు గాను 30!! అదనంగా కల్పించుటకు కేంద్రానికి నివేదించాలని సీఎం కు విజ్ఞప్తి చేస్తున్నాను అని పేర్కొన్నారుఉపాధి హామీ కులీలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు రూ.1000 చొప్పున సంవత్సరానికి రూ.12000 చెల్లిస్తున్నది. అన్నారువ్యవసాయ పోలాలకు సాగు నీరు అందించే ఎస్సారెస్పీ కాలువల్లో పిచ్చి మొక్కలు పెరిగి, మట్టి, చెత్త చెదారం పేరుకుపోవడంతో ఉపాధి హామీ పనుల్లో భాగంగా కాలువల మరమత్తుకు నిర్మాణాత్మక కార్యాచరణ రూపొందించి, వేసవిలో పనులు చేపట్టాలి. అన్నారుకాలువ మరమత్తులు చేపట్టక పోవడం తోచివరి పొలాలకు నీరు అందక రైతులు విద్యుత్ అధికంగా వినియోగిస్తున్నారు. ఎస్ఆర్ఎస్పీ కాలువల పూడిక తీసేందుకు ఉపాధి హామీ ద్వారా పనులు చేపట్టాలని కోరుతున్నారు. పేర్కొన్నారువ్యవసాయ కూలీల సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం నా బాధ్యతగా భావించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి లేఖ రాస్తున్నాను. అన్నారురాష్ట్రంలో నీటి సంఘాల అవశ్యకత ఉన్నది..ప్రభుత్వ ఆలోచన కూడా చేస్తున్నది. అన్నారుఉపాధి హామీ కూలీలకు వేసవి భత్యం కల్పించేందుకు సీఎం ప్రత్యేక చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ గుంటి జగదీశ్వర్ రాథ కిషన్ రావు బింగి రవి ఎం ఎ భారీ శేఖర్ రఘువీర్ గౌడ్ గుండా మధు తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం

-నివాళులు అర్పించిన. ఎస్సై రమేష్,నాయకులు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో గీత పారిశ్రామిక సహకార సంఘం గ్రామ అధ్యక్షులు నాగపురి రవి అధ్యక్షతన నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్భంగా సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోతపల్లి ఎస్సై దీకొండ రమేష్ గౌడ్ తో పాటు స్థానిక నాయకులు గౌడ సంఘం నాయకులు కమిటీ సభ్యులు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటాలను మరువకూడదని వారి ఆశయాలను కొనసాగించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పశ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ నాయకులు డాక్టర్ కె సతీష్ వంగ రాయమల్లు తీర్థాల వీరయ్య సూత్రాల శ్రీనివాస్ క్యాతం వెంకన్న నాగపురి రవన్న ఒల్లాల సమ్మయ్య ముంజల మధు శ్రీపతి మహేష్ మార్క సతీష్ ఐలి స్వామి కోటగిరి స్వామి చింతల పరశురాం ముంజల మహేందర్ మార్క రవి నాగపురి పైడి మార్క రమేష్ పచ్చిమట్ల స్వామి మార్క శ్రీకాంత్ పోతుగంటి శ్రీనివాస్ గట్టు అనిల్ పచ్చిమట్ల తిరుపతి ఐలి సత్తయ్య మాచర్ల తిరుపతి తదితర గౌడ సంఘం సభ్యులు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కొవ్వొత్తులతో సంఘీభావ, శాంతి ర్యాలీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి పట్ల న్యాయం చేయాలని కోరుతూ ఇంటర్‌డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఐపిఎఫ్) పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో సంఘీభావ, శాంతి ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక లేబర్ కోర్టు నుండి ప్రారంభమై వికె రెడ్డి, రీగల్ మీదుగా ప్రధాన చౌరస్తా వరకు కొనసాగింది. క్రైస్తవ నాయకులు, పాస్టర్లు, భక్తులు పెద్ద సంఖ్యలో కొవ్వొత్తులు వెలిగించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం దేశవ్యాప్తంగా అన్ని మతాల వారు ఐక్యతగా ఉండాలని, వారి భద్రత, క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొని క్రైస్తవుల ఐక్యతను చాటిచెప్పారు. ఆంధ్రప్రదేశ్, రాజమండ్రి ప్రాంతంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐపిఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ బి.రవి పాల్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి.డ్యానియల్, ట్రెజరర్ పాస్టర్ కె.సోలోమన్ రాజు, జాయింట్ ట్రెజరర్



పాస్టర్ డి.గాబ్రియేల్, సిఎస్ఐ పాస్టర్ రెవ లక్ష్మణ్ జాకబ్, ఐపిఎఫ్ పాస్టర్లు పాస్టర్ ప్రకాష్, థామస్, ఇతర పాస్టర్లు, జిమ్మి బాబు, దయానంద్ గాంధీ, విలాసాగరపు శ్రీనివాస్ తదితరులున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

## తరలివచ్చిన భక్తులు

గొలపల్లి ప్రభాతవార్త :

శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర, బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రోజున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గొల్లపల్లి మండలం లోని వెనుగుమట్ల, బొంకూర్ గ్రామాల సరిహద్దులో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రతి ఏటా ఉగాది ని పురస్కరించుకొని జాతర ఉత్సవాలను మూడు రోజులపాటు నిర్వహిస్తారు. జాతర ఉత్సవాలు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించారు సాయంత్రం స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని పూజారుల వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి రెండు గ్రామాల ప్రజలు అలాగే చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివవచ్చారు. ఉత్సవాలలో పాల్గొన టానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు వేసి, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదాత నిర్వహించారు. గురువారం డోలోత్సవం,రథోత్సవం, శుక్రవారం శావ, ఎడ్లబండ్ల ఆలయ ప్రదక్షి ణ అనంతరం పోటీలు, ఏకాంత సేవతో ఉత్సవాలు ముగుస్తాయి. శనివారం రోజున జగిత్యాల కు చెందిన గాయత్రీ



ప్రజ్ఞామండలి వారిచే పంచ ̂కుండాత్మక గాయత్రి మహాయజ్ఞం నిర్వహిం చనున్నట్టు తెలిపారు. మహా యజ్ఞంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లాల రాంగోపాల్ రెడ్డి,రెండు గ్రామాల ప్రజలు,భక్తులు పాల్గొన్నారు

# అనాధలకు అండగా నిలిచిన ధర్మారం యోగ సమితి సభ్యులు

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలో యోగా సమితి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన బిట్కు తిరుపతి అనే వికలాంగుడు ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం తల్లి దూరం కాగా ఇప్పుడు తండ్రి తిరుపతి, అనారోగ్యంతో మృతి చెందడంతో వారికి ఉన్న ఇద్దరు పిల్లలు అనాధలుగా మారారు, దీంతో మాకు సహాయం అందిం చాలని ఆ పిల్లలు పలు వాట్సాప్ గ్రూపులో తెలపగా స్పందించిన, ధర్మారం యోగ సమితి సభ్యులు మారేడుపల్లి గ్రామంలో తిరుపతి నివాసానికి వచ్చి వారి పిల్లలకు 12 వేల రూపాయలు ఆర్థిక సాయన్నీ అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ గురూజీ దంపతులు సుధాకర్‌మంజుల, అడ్వాకేట్ సత్యనారాయణ, నాడెం శ్రీనివాస్ గౌడ్,సుందరగిరి పోశెట్టి,సమ్మయ్య పాల్గొన్నారు.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి

## మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పని చేయాలి : సిపి

ఓదెల ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ న్యాయం జరిగేలా భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సిపి సూచించారు స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారుల, సిబ్బంది వివరాలను ఎస్ఐ రమేష్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో ఉన్న మావోయిస్టు ప్రభావిత గ్రామాలు, వారి కదలికలు, అజ్ఞాతం లో ఉన్న వారి వివరాలు, ఈ ప్రాంతం లో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, సమస్యాత్మక గ్రామాల, సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత ఎస్ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్టేషన్ అధికారులకు సూచించారు.

# మహిళకు అత్యవసర చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



క్లిష్టమైన పరిస్థితిలో ఉన్న ఒక మహిళకు అత్యవసర చికి త్స అందించి మహిళ ప్రాణాలు కాపాడారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. జూలపల్లి మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన ఓ మహిళ కడుపునొప్పితో బాధపడుతూ స్థానిక పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ హాస్పటల్ లో చికిత్స నిమిత్తం బుధవారం సాయంత్రం(ఈరోజు) వెళ్ళారని. సకాలంలో స్పందించి వైద్య బృందం మెరుగైన చికిత్స అందించి, అత్యవసరమైన శాస్త్ర చికిత్స నిర్వహించి,మహిళకు అవసరమైన రక్తాన్ని కూడా సకాలంలో సమకూర్చి చికిత్స అందించి మహిళ ప్రాణాలు కాపాడారని ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సకాలంలో వైద్య సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. శాస్త్ర చికిత్సలో పాల్గొన్న వైద్య బృందం బృందం డాక్టర్ స్రవంతి, డాక్టర్ స్వాతి, డాక్టర్ భవాని, మరియు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్‌లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. అవసరమైన రోగులు ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గడువు పొడగింపు

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎల్ఆర్ఎస్ పథకం గడువు ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, రామగుండం నగర కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. గడువు పొడగించడమే కాకుండా చెల్లించాల్సిన ఛార్జీలపై 25 శాతం రాయితీ కూడా కొనసాగిస్తూ!! ప్రభుత్వం ఉత్తర్వులు పేర్కొందని, ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థికి ప్రథమ చికిత్స చేసిన ఆర్.ఎం.పి వైద్యుడు వెంకటేశ్వర్లు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో జరిగే పదో తరగతి పరీక్షలు రాయటానికి వస్తున్న ఓదెల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి నాంసానిపల్లి గ్రామానికి చెందిన దాంసాని ఇందు బుధవారం ఉదయం సమయంలో పదవ తరగతి పరీక్ష రాయటానికి మోడల్ స్కూల్ లోపలికి పోయే సమయంలో గోడ తగిలి తలకు గాయం కావడంతో వెంటనే సకాలంలో స్పందించే ఆర్.ఎం.పి వైద్యులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు కు సమాచారం తెలవగానే 10 నిమిషాలలో పాఠశాలకు చేరుకొని విద్యార్థికి ప్రథమ చికిత్స చేశారు విద్యార్థి ఇందు ను పరీక్ష హాల్లోకి పంపించారు ప్రథమ చికిత్స చేసిన ఆర్ఎంపి వైద్యునికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు

# ధర్మపురి వార్త

## హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన తిరుపతి

గొల్లపల్లి ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొందిన జగన్, ఉపాధ్యక్షుడిగా గెలుపొందిన గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన రాజేశ్వర్ రెడ్డి లను కలిసి శుభాకాంక్షలు తెలిపిన అడ్వకేట్ పాదం తిరుపతి.వెంట హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ మాజీ కార్యవర్గ సభ్యుడు ఏజిపి వేల్మూల భరత్ కుమార్ పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ పునః ప్రతిష్ట మహోత్సవాలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునః ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయ ధ్వజస్తంభం శిథిల మవటంతో నూతన ధ్వజస్తంభం పునః ప్రతిష్ట మహోత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.గ్రామస్తులు ప్రతి ఒక్కరూ ఉత్సవాలకు ఆర్థిక సహకారం అందిస్తూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున ధ్వజస్తంభానికి ఎస్సీ కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద పూజలు చేసిన అనంతరం గ్రామస్తులు, కమిటీ సభ్యులు, ఆంజనేయ స్వామి భక్తులు మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ధర్మారం వైపు వెళ్తుండగా ధ్వజస్తంభం ఊరేగింపుగా తీసుకు వెళుతున్న గ్రామస్తులతో మాట్లాడి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆంజనేయ స్వామి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఇటీవల ఎన్నుకోగా బుధవారం ప్రామణ స్వీకరోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి శ్యాం ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భారత్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలుక వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు బండెల రమేష్, ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీకాంత్ కుమార్, సంయుక్త కార్యదర్శి గూడ జితేందర్ రెడ్డి , కోశాధికారి జాజాల రమేష్ తదితరులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల కు చెందిన సీనియర్ న్యాయవాదులు బెత్తపు లక్ష్మణ్ , మారిశెట్టి ప్రతాప్, వెంకటేశ్వర రావు,నరసయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# కట్టుదిట్టంగా ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

**టోకెన్ పద్దతి ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తేవాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





యాసంగి మార్కెటింగ్ సీజన్‌లో పెద్దపల్లి జిల్లాలో రైతులు పండిరచిన ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని నిర్వాహకులు గుర్తించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. గత ఖరీఫ్ సీజన్ లో పెద్దపల్లి జిల్లాలో విజయవంతంగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. గత సీజన్ లో ధాన్యం రవాణా అంశంలో ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు వస్తే వాటిని పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి , సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందని అన్నారు. జిల్లాలో వరి పంట కోతల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకుని వచ్చే షెడ్యూల్ పకడ్బందీగా తయారు చేయాలని, కొనుగోలు లో ఎక్కడ ఒత్తిడి లేకుండా క్రమ పద్ధతిలో ధాన్యం తీసుకుని వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గతం కంటే ఈసారి అధికంగా ధాన్యం దిగుబడి వస్తుందని, 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన 24 గంటలలో ధాన్యం తరలింపు జరిగేలా అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా వచ్చే అవకాశం ఉందనే అంచనా తో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు గ్రామాల వారీగా సన్న రకం ధాన్యం ధ్రువీకరణ చేసి కొనుగోలు కేంద్రం మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా సరిహద్దుల్లో అవసరమైన చెక్ పోస్టుల ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుంచి మనకు సన్న రకం వడ్లు రాకుండా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, మొదలగు వసతులు కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, టైలెట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి పంట కాపాడేందుకు వీలుగా టార్పాలిన కవరు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ముందు వచ్చిన రైతులకు ముందుగానే కాంటా పెట్టాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఎక్కడ కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని అన్నారు. ప్రభుత్వం నుంచి రైస్ మిల్లులకు ఎటువంటి పెండిరగ్ అంశాలు లేకుండా సాధించే దిశగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఐకెపి కేంద్రాల్లో ఎక్కడా కోతలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల లోగా డబ్బులు పడాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, డిసిఒ శ్రీ మాల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- బిసిల పోరు గర్జనలో పాల్గొన్న ప్రభుత్వ విప్**

వేములవాడ, ప్రభాతవార్త.



దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కులగణన వెంటనే చేపట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో నిర్వహించిన బిసిల పోరు గర్జనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బిసి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను 42శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బిసి పోరు గర్జనలో బిసి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ రిబేటు సదుపాయం గడువు పొడిగింపు

**ఏప్రిల్ 30 వరకు చెల్లింపులకు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణ, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ సదుపాయాన్ని పొడిగించిందని కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. మార్చి 31వ తేదీ నాటితో ఈ గడువు ముగియగా, ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగించిందని అన్నారు. జిల్లాలోని అర్హులైన వారందరూ ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించుకోవచ్చని సూచించారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఏప్రిల్ 30వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను, అనధికార లే ఔట్లను రాయితీతో కూడిన రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకున్నారని కలెక్టర్ వెల్లడించారు. వివిధ కారణాల వల్ల రెగ్యులరైజేషన్ చేసుకోలేకపోయిన వారి కోసం మరో అవకాశం కల్పిస్తూ రాయితీ సదుపాయం గడువును ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించిందని అన్నారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి, అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే వెసులుబాటు ఉందని కలెక్టర్ సూచించారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని, దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారందరు ఈ నెల 30వ తేదీ లోపు క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ప్రభుత్వం పొడిగించిన రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# నేరాల నియంత్రణకు అధికారులు,సిబ్బంది పగడ్బందీగా వ్యవహరించాలి

**జిల్లా ఎస్పీ బి గీతే మహేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



నేరాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి గీతే మహేష్ సిబ్బంది అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాల్లో సిరిసిల్ల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదటగా పోలీస్ స్టేషన్ ల వారిగా నమ్మోదైన గ్రేవ్ కేసులు,మహిళలపై నేరాలు,ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్ కేసులు, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించిన సమా చారంతో పాటు, పెండింగ్ కేసులు వాటి పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలు, నేరాల నియంత్రణకు కోసం పకడ్బందీగా వ్యవహరిం చాలని అధికారులను జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక రూపొందించుకోవాలని , పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని సూచించారు. పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసుల దర్యా ప్తుల్లో మరింత నాణ్యత ప్రమాణాలను పాటిం చాలని, పెండింగ్ ఉన్న కేసులలో త్వరగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి నిందితులను అరెస్టు చేసి త్వరగా చార్జిషీట్ దఖాలు చేయాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులు పగడ్బందీగా వ్యవహరించాలని,నేరాల చెదనలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందిస్తూ త్వరగతిన సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిం చాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, సదన్ కుమార్, మధుకర్, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇక నుంచి సమృద్ధిగా పేదలకు సన్న బియ్యం

**-సన్న బియ్యం పంపిణీని ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రేషన్ షాపులలో తెల్ల కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని గ్యాస్ గోదాం వద్ద గల సుభాష్ నగర్‌లో ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 413 చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, దీనికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలో 4 లక్షల క్వింటాళ్ల సన్న రకం బియ్యం రేషన్ షాప్ లో వద్ద అందుబాటులో ఉంచామని, పేదలకు అవస రమైన మేర బియ్యం అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన ముఖ్య మంత్రి చారిత్రా త్మకమైన నిర్ణయం తీసుకొని ఉగాది పండుగ నుంచి పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నారని అన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.ఎం.శ్రీకాంత్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదల సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం అమలు చేయడం చరిత్రాత్మకమైన నిర్ణయమని అన్నారు. బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వము అందజేస్తున్న సన్నబియ్య పథకాన్ని తహసిల్దార్ మారుతి రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద ప్రజలు సన్నబియ్యం తినాలని లక్ష్యంతో ప్రభుత్వము ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తుందన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పథకం అమలు చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రివర్గము పేదల కోసము మహత్తరమైన పథకాన్ని ప్రవేశపెట్టిందని ప్రతి ఒక్కరు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను చిన్నచూపు చూసి రేషన్ షాపుల్లో వచ్చె నిత్యావసర సరుకులను పేదలకు చెందకుండా చేసి కేవలం నాసిరకం దొడ్డు బియ్యం పంపిణీ చేసి రాక్షస ఆనందం పొందిందని ఆరోపించారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం బడ్జెట్ లో ఇప్పటి వరకు తెలంగాణకు నయాపైసా ఇచ్చింది ఏమి లేదని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు రైతులకు మహిళలకు యువతకు పెద్దపీట వేస్తూ అన్ని రకాలుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, డైరెక్టర్లు భూక్య విఠల్, ఎడబోయిన ప్రభాకర్, యండి అజాం, రాజనర్స్, ఫాక్స్ డైరెక్టర్లు మల్యాల రాజ్వీర్, రాజేశ్వరరావు, రాగుల అంజిరెడ్డి, మండల యూత్ పార్టీ అధ్యక్షులు గంగి స్వామి, సోషల్ మీడియా (గౌరి) శంకర్, వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు కూడెల్లి లక్ష్మణ్, కాశ శ్రీనివాస్, మేడ భాస్కర్, ఒరుగంటి నర్సింలు, మోహన్ నాయక్ ,మాజీ సర్పంచ్ అక్క పల్లి బాలయ్య లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, మండల స్థాయి రేషన్ డీలర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిత్ర బార్ సీజింగ్ అంశంపై హైకోర్టు సీరియస్...ఓపెన్ చేసిన మున్సిపల్ అధికారులు

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త*

కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ పై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.సీజ్ చేసిన బార్ ని ఓపెన్ చేయాలని ఇటీవల హైకోర్టు ఆర్డర్ ఇచ్చినప్పటికి, అధికారులు ఓపెన్ చేయలేదు కోర్టు తీర్పు ధిక్కరించిన సందర్భంగా ఇవ్వాళ బౌతికంగా హాజరు కావాలని కలెక్టర్, కమిషనర్ కు ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఇతర కారణాలతో రాలేకపోయిన కలెక్టర్, విచారణకు హాజరైన కమిషనర్సాయంత్రం 6 గంటల వరకు చిత్ర బార్ ని ఓపెన్ చేసి, తిరిగి రేపు ఉదయం కోర్టుకి హాజరు కావాలి లేదంటే కోర్టు తీర్పు ఉల్లంఘించిన అధికారులందరిని జైలు కు పంపుతామని న్యాయమూర్తి హెచ్చరించారు. కోర్టు ఆదేశాలతో హుటాహుటిన సిరిసిల్ల కు వచ్చి చిత్ర బార్ ను మున్సిపల్ అధికారులు ఓపెన్ చేశారు.



## ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరణ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



నిరుద్యోగ యువతకై ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంకై ఆన్ లైన్ తోపాటు ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో అనుముల రాజేందర్ తెలిపారు. బుధవారము గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుదారులతో సమావేశం నిర్వహించి వారి నుండి దరఖాస్తులు నేరుగా స్వీకరించారు. నిరుద్యోగ యువకులు ఆన్లైన్ తోపాటు ఆఫ్లైన్లో సైతం దరఖాస్తులు చేసుకోవచ్చని వెల్లడించారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల తొమ్మిది లోపు కార్యాలయంలో అందజేయాలన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకంలో ప్రభుత్వము 255 యూనిట్లు సూచించిందని, ప్రతి ఒక్కరూ కిరాణము జనరల్ స్టోర్ లకు దరఖాస్తులు చేసుకుంటున్నారని ఒకే రకమైన యూనిట్ కు అందరికీ ఇవ్వడము సాధ్యం కాకపోవచ్చునని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన యూనిట్లకు సంబంధించి కార్యాలయంలో అతికించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు అవసరమైన యూనిట్ ను ఎంపిక చేసుకొని దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీ ఓ రాజశేఖర్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ ఆరిఫ్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్, సిబ్బంది శ్రీజ, ఇందిరలు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు జిల్లా కలెక్టర్ ఘన నివాళి

*సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త*



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఘనంగా నివాళులు అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, ఎల్ డీ ఎం మల్లికార్జున్ రావు,నాగరాజు, అనిల్, బీసీ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఏప్రిల్ 2:*

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అంతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పీక్లా నాయక్ తండా లో ప్రజలకు సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. అనుమానితులు కాల్ చేస్తే బ్యాంక్ వివరాలు, తదితర వాటిని తెలియజేయవద్దన్నారు. ఫోన్ లలో ఓటీపీ , పే టి యం, గూగుల్ పే , ఈ కేవైసి అప్ డేట్ అడిగితే చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు..

## మోదీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

### ...బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి

*మోతె .. ఏప్రిల్ 2 ప్రభాతవార్త..*



.ప్రధాని మోదీ అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు భూక్యా శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమిలి ఎన్నికలు నిర్వహించడం ద్వారా దేశానికి, రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని, మోదీ పాలనలో ప్రపంచంలోనే మనదేశం శక్తివంతంగా ఎదిగిందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతీ నాయకుడు, కార్యకర్త ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు

## ,సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### సైబర్ క్రైమ్ డిఎస్పి ఫణిందర్,.

*క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 2 ప్రభాతవార్త.*



: ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డి.ఎస్.పి, సి హెచ్ ఆర్ వి, ఫణిందర్ సూచించారు, బుధవారం నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ నకిలీ యాప్ల మూలంగా నగదు దోసుకుంటున్నారని వివరించారు, బెట్టింగ్ గేమ్ కు ముందుగా ప్రణాళిక బద్దంగా రూపొందించుకొని యూజర్ల గెలుపును ప్రోత్సహిస్తారని తెలిపారు, ఒకవేళ డబ్బు గెలిచినప్పటికీ ఉపసంహరించుకోవడానికి అనుమతించని మోసపూరిత నియమాలను విధించి డబ్బు విత్ డ్రా చేసుకోకుండా చేయడం జరుగుతుందన్నారు, వాట్సప్, ఇన్స్టాగ్రామ్, ఈమెయిల్, ఫేస్బుక్ నకిలీ ఖాతాలు సృష్టించు వాటి ద్వారా టిక్కెట్లు ఆఫర్లు తక్కువ విక్రయిస్తున్నట్లు నమ్మిస్తారని పేర్కొన్నారు, ముందుగా కొంత డబ్బు తీసుకొని నమ్మించి ఇంకొంత మొత్తం డబ్బు కడితేనే టిక్కెట్లుస్తామని లేకుంటే చివరికి బ్లాక్ మెయిల్ చేస్తారని గుర్తు చేశారు, నేరస్తులు కొన్ని సందర్భాల్లో అత్యవసరంగా డబ్బులు బదిలీ చేయాలని ఒత్తిడి చేస్తూ ఉన్నతమైన కంపెనీ సమాచారం పొందేందుకు ప్రయత్నిస్తారని సూచించారు, ఈ క్రమంలో ఆదాయ పన్ను శాఖ పోలీస్ ఇతర శాఖల అధికార సంస్థల ప్రతినిధిగా నటించి జరిమానాలు పేరుతో మోసం చేస్తారని వివరించారు, ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ రంజిత్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వర రావు డాక్టర్ సరిత అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు,

# పేదలకు సన్న బియ్యం ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనతే

### త్వరలో కొత్త రేషన్ కార్డుల జారీ

ప్రభాతవార్త ఎలిగేడు:





దేశంలో పేదలకు సన్న బియ్యం ఇవ్వడం ఏ రాష్ట్రంలో లేదని తెలంగాణ రాష్ట్రంలో ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనతే ననీ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు బుధవారం ఎలిగేడు మండల కేంద్రంలో దూళికట్ట గ్రామాలలో జిల్లా జాయింట్ కలెక్టర్ వేణు ఆర్డిఓ గంగయాలతో కలిసి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 55 రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం అందించేందుకు అన్ని ఏర్పాటు చేశామన్నారు 10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరికి రేషన్ కార్డు జారీ చేయలేదని సన్న బియ్యం ఇస్తామని ప్రజలను మోసం చేసిందని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తున్నామన్నారు రాష్ట్ర ప్రభుత్వానికి 2700 కోట్ల భారమైన పేదల కడుపు నింపేందుకు తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామని రైతులకు పెద్దపెల్లి నియోజకవర్గంలో 59.62 కోట్ల సన్నబడ్లకు బోనస్ ఇచ్చామన్నారు త్వరలో 30 లక్షల రేషన్ కార్డుల జారీ చేస్తామని తెలి పారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక ధర 3400 ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 1400 కి ఇసుకను అందిస్తున్నామన్నారు మంచి పనులు చేస్తే అభినందించవలసిన టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేట అన్నారు నేను ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గింజ



కటింగ్ లేకుండా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ డిఎం శ్రీకాంత్ ఎంపీడీవో భాస్కరరావు తహసిల్దార్ బసీరుద్దీన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు బాలసాని పరుశురాములు గౌడ్ పుల్లారావు మాజీ సర్పంచ్ అర్సనపల్లి వెంకటేశ్వరరావు మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు బూర్ల సత్యం మండిగ రాజ నరసయ్య ఎలిగేడు సింగిల్ విండో మాజీ చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి లతోపాటు డీలర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

# హెచ్‌సియు భూముల వేలాన్ని వెంటనే ఆపాలని సిపిఎం నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:

హెచ్‌సియు భూముల వేలాన్ని నిరసిస్తూ సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో బుధవారం నిరసన చేపట్టారు. ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ హాజరై మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని ఈ మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడానికి సిద్ధపడిరదని అన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళనలు నిర్వహిస్తే వాటిని అణిచివేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో విద్యార్థులపై జులుం చేయించిందని అన్నారు. దీన్ని నిరసిస్తూ విద్యార్థులకు అండగా సిపిఎం రాష్ట్ర కమిటీ యునివర్సిటీ ప్రధాన గేటు ముందు నిరసన చేయడం జరిగిందని, పోలీసులు వచ్చి నాయకులపై, విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించి, సుమారు 430 మందిని అరెస్టు చేసి కేసులు పెట్టారని అన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగిందని తెలిపారు.

# కార్మికుల పెన్షన్ ఫండ్‌కు టన్నుకు మరో రూ.10 ఇచ్చేందుకు అంగీకారం

గోదావరిఖని, ప్రభాతవార్త:

కార్మికుల పెన్షన్ ఫండ్‌కు టన్నుకు మరో రూ.10 ఇచ్చేందుకు కోల్ కంపెనీలు అంగీకరించాయని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు మంద నర్సింహా రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 1, 2025న పెన్షన్ నిధికి టన్నుకు మరో రూ.10 చొప్పున కోల్ కంపెనీలు అదనంగా ఇవ్వాలని సిఐటియు, ఎఐటియుసి, హెచ్ఎంఎస్ యూనియన్స్ ఒత్తిడి మేరకు అంగీకరించాయని తెలిపారు. చాలా కాలంగా పెన్షన్ నిధి స్థిరత్వం గురించి ఆందోళనలు తలెత్తుతున్నాయని, ఫిబ్రవరి 2024లో జరిగిన బిఓటి సమావేశంలో జూన్ 2024లో బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పడిరదని, దీనిలో యూనియన్ల తరపున సిఐటియు బిఓటి సభ్యుడు డిడి రామానందన్‌ను చేర్చారని, కమిటీ మొదటి సమావేశం జ్యూలై 2024లో జరిగిందని తెలిపారు. దీనిలో అచూరి, సిఎంపిఎఫ్ఓ పిపిటి ద్వారా ప్రజెంటేషన్ ఇచ్చారని, పెన్షన్ తగ్గించాలని యజమాన్యం తరఫున ప్రతిపాదించారని, డిడి రామానందన్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించారని, దీనిపై భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, ఈ నిర్ణయం కోసం బిఓటి (బోర్డ్ ఆఫ్ ట్రస్ట్) యూనియన్స్ నాయకులందరినీ ఇందులో చేర్చాలని అన్నారని, దీనిపై ఏకాభిప్రాయం కుదిరిందని, బిఓటి యూనియన్ ప్రతినిధులు కూడా ఉన్నారని ఎలిపారు. బిఎంఎస్ ప్రతినిధి లక్ష్మారెడ్డి ఎప్పుడూ కమిటీ సమావేశాలకు హాజరు కాలేదని, శ్రీ మూర్తి అప్పుడప్పుడు హాజరయ్యారని, కమిటీ సమావేశంలో సిఐటియు, ఎఐటియుసి, హెచ్ఎంఎస్ ప్రతినిధులు స్పష్టంగా పెన్షన్ ఇవ్వడం యాజమాన్యం బాధ్యతని విజ్ఞప్తి చేయగా, దీనిపై ఏకాభిప్రాయం కుదిరిందని తెలిపారు. ఈ ఏకాభిప్రాయాన్ని బిఓటి సమావేశంలో ప్రస్తుతించారని, దీనిలో సిఐఎల్ 2డెరెక్టర్ హెచ్ఆర్, 2డెరెక్టర్ ఫైనాన్స్ పాల్గొన్నారని తెలిపారు. 2చెర్మన్ ఆన్‌క్లెన్‌లో సమావేశంలో చేరారని, ఈ సమావేశంలో సిఐఎల్ తన సమ్మతిని వ్యక్తం చేసిందని, దీని తరువాత, సిఐఎల్ గతంలో ఇచ్చే పది రూపాయలకు అదనంగా మరో 10 రూపాయలు ఇవ్వడానికి ఆమోదించిందని, ఏప్రిల్ 16, 2025 నుండి అమలులోకి వస్తుందని ఆయన తెలియజేశారు.

# మున్సిపాలిటీలో 75 శాతం ఇంటి పన్నుల వసూలు

### మున్సిపల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన కమిషనర్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధిలో 75 శాతం ఇంటి పన్నుల వసూలుకు సహకరించిన మున్సిపల్ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం నుండి వచ్చే 202526 సంవత్సరం 15వ ఆర్థిక సంఘం నిధుల మంజూరికి సుల్తానాబాద్ అర్హత సాధించిందని అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గృహ యజమానులతో పాటు ఇండస్ట్రియల్, గోదాములు, వర్తక, వ్యానిజ, వ్యాపారులు, సహకరించి సకాలంలో బిల్లులు చెల్లించడంతో 75 శాతం పూర్తి చేసుకున్నామని తద్వారా కేంద్రం నుండి మున్సిపల్ అభివృద్ధికి వచ్చే 15 ఆర్థిక సంఘం నిధులకు అర్హత సాధించమని అన్నారు. దీంతో మున్సిపాలిటీలో అభివృద్ధి సైతం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్నులు, నల్ల బిల్లులు, లైసెన్స్ ఫీజులు, గోదాములు, వర్తక, వ్యాణిజ్య, వ్యాపారులు ఇండస్ట్రియల్, యజమానులు బిల్లులు సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు,

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




సైబర్ జాగ్రత్త దివస్ లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ సెల్ డిఎస్పి డివి రంగారెడ్డి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ ఎన్. కృష్ణ గౌడ్ , జగిత్యాల టౌన్ విమెన్ సుప్రియ లు స్థానిక గీతా విద్యాలయం హై స్కూల్లో విద్యార్థులకు ఆన్లైన్ బెట్టింగ్స్, ఐపీఎల్ టికెట్స్ మోసాలు గూర్చి అవగాహన కల్పించారు

# నేడు బేగంపేట తైబజార్ వేలంపాట

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలంలోని బేగంపేట గ్రామపంచాయతీ పరిధిలో గల వారసంత తైబజార్ వేలాన్ని నేడు నిర్వహించనున్నట్లు గ్రామ కార్యదర్శి రత్నాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు పది వేయిలు రూపాయల డిపాజిట్ చెల్లించి శుక్రవారం ఉదయం పదిన్నరకు జరిగే వారసంతలో పాల్గొనాలని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాలుగా వారసంత వేలం వేయకుండా గత పాలకులు నిరక్ష్యం చేశారని నేటి వారసంత వేలం ప్రకటనపై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ హర్షం వ్యక్తం చేశాడు.

# పెన్షన్ బిల్లు సవరణ ఉపసంహరించాలి

### టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

పెన్షన్లకు కోతలు పెట్టే కేంద్ర ప్రభుత్వ పెన్షన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో "పాత పెన్షన్ దారులకు హాని చేసే బిల్లు ఉపసంహరించాలి "అనే విషయంలో జిల్లా స్థాయి చర్చావేదిక నిర్వహించారు. ఈ వేదికలో ప్రధాన వక్తగా టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 20252026 ఆర్థిక బిల్లులో భాగంగా లోక సభలో కేంద్రం ఆమోదింప జేసుకోవడం పాత పెన్షన్ దారులకు గొడ్డలి పెట్టుగా పేర్కొన్నారు. పెన్షనర్లను పాత, కొత్త పెన్షన్ దారులుగా విడదీయడం ఈ బిల్లులోని ముఖ్యవిషయమన్నారు. ఈ బిల్లులోని సవరణల ద్వారా వేతన సవరణల ఫలితంగా వచ్చే లాభాలను వేతన కమిషన్ సిఫార్సులు అమలైన తేదీ తర్వాత పదవీవిరమణ పొందిన ఉద్యోగులకే వర్తిస్తాయి. ఆ తేదీకి ముందు రిటైర్ అయిన పెన్షనర్లకు పేకమిషన్ చేసిన సిఫార్సు చేసిన లాభాలు వర్తించవు. పెన్షన్ హక్కులు, లాభాలు ఎవరికి వర్తించాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుంది . పెన్షనర్లను పదవీవిరమణ తేదీ ఆధారంగా వేరు చేయడం ఆసమంజసమని గతంలో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిందని, ఈ సవరణ బిల్లు ఆతీర్పును నిర్వీర్యం చేసేలా ప్రభుత్వంకు అధికారం కల్పిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన్లకు కోతలు పెట్టె కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెన్షనర్లతో పాటు, అఖిల భారత స్థాయిలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు సంఘటితమై దేశ వ్యాప్తంగా సుదీర్ఘ ఉద్యమాన్ని సాగించాల్సిన పరిస్థితి రాకముందే ఈ పెన్షన్ సవరణ బిల్లును ఉపసంహరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ తరపున కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ చర్చావేదికలో సంధాన కర్తగా రిటైర్డ్ తహశీల్దార్ పి.సి.హన్మంత్ రెడ్డి , పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంవిజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, జిల్లా, యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిరుతల రామాయణంకు విరాళము అందజేత

### పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామం లో బుధవారం రోజున శ్రీ రామాంజనేయ భక్త మండలి వారి ఆధ్వ ర్యంలో నిర్వహిం చిన చిరుతల రామాయణం కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరై తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వాహకులు, స్థానిక నాయకుల కోరిక మేరకు 10,000 పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో అంతరించిపోతున్న సాంస్కృతిక కళలను, హిందూ ధర్మాన్ని, పురాతన రామాయణం, మహా భారతం, భాగవతం లాంటి గొప్ప చారిత్రక ఘట్టాలను ఈ విధంగా కళ్లకు కట్టినట్లు చూపించే ప్రయత్నం చేయడం చాలా గొప్ప విషయమని తెలియజేస్తూ నిర్వాహకులను, కళాకారులను అభినందించడం జరిగింది. వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు విచ్చేసి ఆర్థిక సహాయం అందజేసిన రఘువీర్ సింగ్ కి నిర్వాహకులు, కళాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీసా రపు వెంకటేశం, తమ్మడవేన మల్లేశం , కొత్త మల్లేశ్, కొత్త శ్రీధర్, సూర యోసఫ్, నల్లతీగల సతీశ్, కొప్పుల శ్రీధర్, పొలగాని సతీష్, మేర శ్రీనివాస్, బండి రాజిరెడ్డి, మల్లెత్తుల కనుకయ్య, నల్లతీగల అంజయ్య, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, కొప్పుల అజిత్, సూర ప్రభుదాస్, కందుల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.